


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

బుధవారం, 07 జనవరి 2026

పేజీలు 17





## అనంత మార్కెట్ యార్డ్

# ప్రక్షాళన జరిగేనా..?



### రెండు పుస్తకాల ద్వంద వైఖరి అరికడితే రూ.కోట్లల్లో ఆదాయం..

### కాటా టెండర్లలో చేతివాటం...

రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద చీని మార్కెట్ అయినప్పటికీ ఆదాయం అంతంత మాత్రమే..




### నూతన చైర్పర్సన్ బల్లా పల్లవి కి సమస్యల స్వాగతం..

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

అనంత మార్కెట్ యార్డ్ ఎప్పుడూ వ్యాపారులు కొనుగోళ్లదారులతో కళకళ్లాడుతోంది. అయినప్పటికీ.. మార్కెట్ యార్డ్ లక్ష్యం ఎంతో తెలిస్తే.. ఎవరైనా అవాక్కు అవ్వాల్సిందే.

మిగతా 4లో

కూటమి ప్రభుత్వంలో చిత్తశుద్ధితో పనిచేస్తే అనంత మార్కెట్ యార్డ్ అభివృద్ధి పథాన పయనిస్తుందనటంలో సందేహమే లేదు. మరి నూతన చైర్పర్సన్ బల్లా పల్లవి అనంత మార్కెట్ యార్డ్ ను ప్రక్షాళన చేస్తారని ఆశిద్దాం.



## డిపిఓ నాగరాజ నాయుడు

# ఆగ్రహాం..

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన 27 మందికి షోకాజ్ నోటీసులు

కనేకల్ మండలం బెన్నేకల్ పంచాయితీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని కలెక్టర్‌కు సిఫార్సు..

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని.. శాఖపరమైన చర్యలకు బాధ్యులు కావాల్సి ఉంటుందని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు స్పష్టం చేశారు. పారిశుధ్య కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర స్థాయిలో ప్రతి నెల నిర్వహించిన ఐవిఆర్ఎస్ కాలింగ్‌లో జనవరి నెలకి సంబంధించిన రిపోర్ట్ లో పూర్ పెర్ఫార్మెన్స్ చూపించిన సందర్భంగా, పారిశుద్ధ్యం కార్యక్రమం సరిగా నిర్వహించని 27 మంది పంచాయతీ కార్యదర్శిలకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు.

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

మూడు రోజుల్లో ఈ గ్రామంలో పారిశుద్ధం కార్యక్రమాలు చేపట్టి,చర్య నివేదిక సమర్పించాలన్నారు. అదేవిధంగా హౌస్ టాక్స్ డిమాండ్ లక్ష లోపు ఉన్న అందరు జనవరి 10 లోపు పూర్తి స్థాయిలో కలెక్షన్ చేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో ఉన్న అందరు పంచాయతీ

మిగతా 2లో




### నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు...

- ఓ మహిళ అధికారిని కక్ష సాధింపుతో కారుణ్య నియామకం పొందలేకపోయిన మైనారిటీ కుటుంబం...
- అక్రమాల పుట్టగా మారిన అనంత ఆర్ అండ్ బి కార్యాలయం..

### జిల్లా కలెక్టర్‌కూ టోకరా..!!

## ఆర్ అండ్ బి లో

# అవకతవకలు...

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించే రోడ్లు, భవన శాఖ అనంతపురం కార్యాలయం అవినీతి పుట్టగా మారిపోయింది. ఈ కార్యాలయంలో ఏ ఫైల్ కదలాల న్నా కాసులు కురవాల్సిందే. టేబుల్ వారి దందా గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక

అనంత ఆర్ అండ్ బిలో జరుగుతున్న అవినీతి దందా.. నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు పొందిన వైనం.. కక్ష సాధింపులకు పాల్పడుతూ మైనార్టీ కుటుంబానికి కారుణ్య నియామకం కాకుండా చేసిన వ్యవహారం.. పరస కథనాల రూపంలో జిల్లా అధికారులు, పాఠకులకు వివరిస్తుంది నేటి దినపత్రిక సూర్య.

నిబంధనలను ఉల్లంఘించడంలో అనంత ఆర్ అండ్ బి శాఖ తర్వాతే ఎవరైనా.. అన్నట్టుగా మారింది వ్యవహారం. పదోన్నతుల విషయంలో ప్రభుత్వ జీవోలను సైతం కాల రాసిన అధికారులు అనంత కార్యాలయంలో విధులు నిర్వర్తించిన వారే. 135 జీవో నెంబర్ ఎంఎస్ 14-5-2014 ప్రకారం డిగ్రీ అర్హత తో రికార్డ్ అసిస్టెంట్కు జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ.. ఆ నిబంధనలను కాల రాశారు.

మిగతా 4లో

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో

# ఘర్షణ






నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆమె అతని మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అతను మద్యం మత్తులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వచ్చి ఆమె కోసం భీభత్సం సృష్టించాడు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా మూడుసార్లు యదేచ్ఛగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని ప్రధాన రహదారి నుంచి లోపలికి అత్యంత మద్యం మత్తులో తూగుతూ గత సోమవారం రాత్రి బీభత్సం సృష్టించాడు.

అనంతపురం, మేజర్ న్యూస్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నా అధికార యంత్రాంగం మొద్దు నిద్ర మాత్రం వీడడం లేదు. ఇందులో భాగంగా కనీసం పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేసిన నేపథ్యంలో ఇలాంటి వ్యవహారాలు తరచూ చోటు చేసుకుంటున్నాయని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలోని ఆసుపత్రిలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్న కనీసం చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి ఘటనలు రోజువారిగా చోటు చేసుకుంటున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.

మిగతా 3లో

### ఆమె కోసం వచ్చిన మద్యం మత్తులో ఉన్న వ్యక్తి బీభత్సం

- సెక్యూరిటీ వైఫల్యమే ప్రధాన కారణం అంటూ తీవ్ర ఆరోపణలు
- పోలీస్ స్టేషన్ కు చేరిన పంచాయతీ
- పర్యవేక్షణ లేకపోవడంతో తరచూ ఘటనలు
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో దారుణం

## కొల్లాపూరమ్మ జాతరలో పాల్గొన్న మాజీ ఎం పి తలారి రంగయ్య



కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : వైసీపీ నాయకుల ఆహ్వానం మేరకు పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న కొల్లాపూరమ్మ జాతర వేడుకలకు ముఖ్యఅతిథిగా సమన్వయకర్త మాజీ ఎంపీ తలారి రంగయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మాజీ ఎంపీ తలారి రంగయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కన్వీనర్లు వైసీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం.. నిత్య సురభి ట్రస్ట్ డాక్టర్ నిర్మల మురళి..



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్సన్ డాక్టర్ .ఎస్. నిర్మల మురళి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు అనిల్ కుమార్ వారి తండ్రి డేరేంగుల రామ్మోహన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి భార్య డేరెంగుల లక్ష్మదేవి, వారి కుటుంబ సభ్యుల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 200 మందికి అన్నదాన కార్యక్రమము చేశామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబులపతి, నబిరసూల్, చంద్రశేఖర్, కృష్ణారెడ్డి, లక్ష్మనారాయణ పాల్గొన్నారు.

## తాళ్లకేర గ్రామంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ జట్టుకు కిట్ అందించిన ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలం తాళ్లకేర గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నారు. మంగళవారం తాళ్లకేర గ్రామ యువకుల క్రికెట్ రంగంలో కూడా రాణించాలని సంకల్పంతో తాళ్లకేర క్రికెట్ టీం కు నూతన క్రికెట్ కిట్ అందించిన రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మరియు యువ నేత కాలవ భరత్ అందించారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్నపట్టణ అధ్యక్షులు బండి కృష్ణ మూర్తి రాయదుర్గం మండల కన్వీనర్ హనుమంతు కేపి దొడ్డి నాగరాజు, బెలోడు సంజీవ బెస్త శ్రీరాములు,హనుమంత రెడ్డి, అబ్దుల్ గాపుర్,బట్టి తిప్పేస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో మెరుగైన మార్కుల సాధనకు స్టడీ మెటీరియల్ విడుదల



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అకాడమిక్ కమిటీ రూపొందించిన పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన స్టడీ మెటీరియల్ను గుండి గాని పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు దాతల సహకారంతో మంగళవారం విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సువాసిని చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్టీయూ బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ జి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గత సంవత్సరం ఈ స్టడీ మెటీరియల్ నందు దాదాపుగా 70 నుంచి 80% ప్రశ్నలు రావడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ఈ సంవత్సరం జరగబోవు పరీక్షల్లో కూడా ఎక్కువ శాతం ప్రశ్నలు యొక్క స్టడీ మెటీరియల్నుండే వస్తాయని విద్యార్థులు వీటిని చక్కగా సాధన చేసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క దాడి 5మందికి గాయాలు

### కర్ణాటక ఆస్పత్రికి తరలింపు

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం గోవిందవాడ గ్రామంలో పిచ్చికుక్క దాడిలో ఐదు మంది తీవ్ర గాయాలకు గురయ్యారు. ప్రాథమిక చికిత్స కోసం కర్ణాటక ప్రాంతమైన రూపనగుడి, బళ్లారి ఆస్పత్రికి



తరలించారు. ఈ సంఘటనపై గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

## గుత్తి-గుంతకల్లు డబ్లింగ్ రైలుమార్గం పనుల జాప్యంపై రైల్వే సీరియస్

**-పనులను వెంటనే చేపట్టాలని గుత్తేదారునికి ఆదేశం...**

**-నిర్ణీత గడువులోపు పనులు పూర్తికానిపక్షంలో జాప్యానికి బాధ్యత వహించాల్సి ఉంటుందని లేఖ...**

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: అనంతపురం,కర్నూలు జిల్లాలలోని దక్షణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుత్తి-పెండేకల్లు మధ్య మంజూరు అయిన డబ్లింగ్ రైలుమార్గం పనులలో అంతర్భాగమైన విద్యుత్ విభాగాలకు చెందిన పనులను తక్షణం చేపట్టాలని,లేనిపక్షంలో జాప్యానికి బాధ్యత వహించవలసి ఉంటుందని రైల్వేయాజమాన్యం సదరు గుత్తేదారులను ఆదేశించింది. ఇందుకు సంబందించి దక్షణ మధ్య రైల్వే సదరు గుత్తేదారులకు లేఖరాసింది. డివిజన్ లోని గుత్తి-గుంతకల్లు మధ్య 31.50 కిలోమీటర్ల ప్రతిపాదిత డబ్లింగ్ రైలు మార్గాన్ని విద్యుధీకరణ (ఓ హెచ్ ఇ),జనరల్ సర్వీసెస్ పనులను చేపట్టేందుకు సదరు పనులను దక్కించుకున్న గుత్తేదారులకు 2024 జూన్ 05న ఈపనులకు సంబందించిన లెటర్ ఆఫ్ య్యాప్టెన్స్ ఎల్ఓఏ) నురైల్వే జారీ చేసింది. అయితే పనులు దక్కించుకున్న గుత్తేదారులు పనులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుండటాన్ని రైల్వే తీవ్రంగా పరిగణలోకి తీసుకొంది. విద్యుధీకరణకు సంబందించిన (ఓ హెచ్ ఇ) సామగ్రి స్టీల్, ఇన్సులేటర్లు, కాపర్ వైర్లు ఇతర సామాగ్రి సైట్ లో లేవని తెలిపింది. సెంట్రల్ ఆర్గనైజషన్ రైల్వే ఎలక్ట్రిఫికేషన్ (కోర్), రైల్వే డిజైన్డ్ స్టాండర్డ్ ఆర్గనైజషన్ (ఆర్ డి ఎస్ ఓ) ఆమోదిత విక్రేతల నుండి మాత్రమే సేకరించాలని, వాటిని మూడవపక్షం నుండి ధృవీకరణ పత్రాలను తీసుకోవాలని గుర్తుచేసింది. విద్యుధీకరణకు సంబందించిన పనులు తీవ్ర ఆలస్యంగా సాగుతున్నాయని, అవసరమైన మెటీరియల్ సమయానికి సమకూర్చకపోవడం, పనులకు సంబందించిన డ్రాయింగ్స్ సకాలంలో సమర్పించకపోవడంతోపాటు పనులకు సరిపడ మ్యాన్ పవర్ ను మొహరించక పోవడం ద్వారా ప్రాజెక్టు పనులు నిర్ణీత సమయం కంటే ఆలస్యం అయ్యే ప్రమాదం ఉందని రైల్వే పేర్కొంది. అలాగే ఇఐజి, రైల్వే భద్రత కమిషనర్ లకు అందజేసే సంబంధిత పత్రాలు, మైనర్ శాంక్షన్ డ్రాయింగ్స్, జనరల్ సర్వీసెస్ కు సంబందించిన డ్రాయింగ్స్ లను ఈనెల 03వ తేదీ వరకు కూడా సమర్పించలేదని, ఈపనులను చేపట్టేందుకు 210 మంది కార్మికులు అవసరం కాగా సైట్ లో కేవలం 14 మంది మాత్రమే ఉన్నారన్నారు.పవర్ బ్లాక్ పనులకు 196 మంది సిబ్బందిని, ఓహెచ్ఇ పనులకు 184 మంది కార్మికులను మొహరించి... పనులను తక్షణం ప్రారంభించాలని రైల్వే తన లేఖలో తెలిపింది. మొత్తం 305 పనిదినాలకుగాను ఈనెల 31 నాటికీ 29 రోజులు గడిచిపోయాయని, కావుననిర్ణీత గడుపులోపు పనులు పూర్తికాని పక్షంలో జరిగిన ఆలస్యానికి పూర్తిబాధ్యత గుత్తేదారులే వహించవలసి ఉంటుందని రైల్వేతన లేఖలో స్పష్టంగా పేర్కొంది.

## వర్లీ గ్రామంలో రాజముద్రతో ఉన్న పట్టాదార్ పాస్బు క్ పంపిణీ చేసిన తహసిల్దార్ :భాస్కర్



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వర్లి గ్రామంలో మంగళవారం తాసిల్దార్ భాస్కర్ ఆధ్వర్యంలో రెవిన్యూ గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో అధికారికంగా రాజముద్రతో ఉన్న పాసుపుస్తకాలు రైతులకు పంపిణి చేశారు. ఈ పాస్ పుస్తకాలలో ఏమైనా తప్పులు ఉన్నట్లయితే వెంటనే కార్యాలయాన్ని సందర్శించాలని తహసీల్దార్ భాస్కర్ రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న విలేజ్ సర్వే రాధా,విఆర్ఒ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## రీ సర్వే తో భూ సమస్యలకు పరిష్కారం

### తహసిల్దార్ బి అనిల్ కుమార్

**గ్రామ సభలో రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ**

**పాల్గొన్న అధికారులు, టిడిపి నాయకులు, రైతులు**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : రైతులు భూములో హద్దులు, కొలతలు సమస్య తలెత్తుకుండా పక్కాగా ఉండాలని, భూ సమస్యలకు తావు లేకుండా పరిష్కరించాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే చేపట్టిందని బెలుగుప్ప మండల తహసిల్దార్ బి అనిల్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని రీ సర్వే పూర్తయిన ఆవులన్న గ్రామంలో నాగులగట్ట వద్ద మంగళవారం గ్రామ నిర్వహించారు. ఈ సభ ఈ సర్వే డిటి గురుబ్రహ్మ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా తహసిల్దార్ అనిల్ కుమార్, సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, టిడిపి నాయకులు పాల్గొని, ప్రభుత్వ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, బెలుగుప్ప మండల వ్యాప్తంగా తొలి విడత భూములు రీ సర్వే పూర్తయ్యాయని, రెవెన్యూ అధికారులు, సంబంధిత రైతులు సమక్షంనే రీ సర్వే చేశామని తెలిపారు. భూ వివాదాలకు చోటుకు తావు లేకుండా, రైతుల భూములకు భద్రంగా ఉండేలా, ఖచ్చితమైన కొలతలతో, వెబ్ ల్యాండ్లో పక్క ఆన్లైన్ నమోదు వివరాలతో, రాజముద్ర, క్యూఆర్ స్కాన్లుతో ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేసిందని ఆయన తెలిపారు. ఆవులన్న గ్రామంలో 487 పట్టాదారు పాస్ పుస్తకాలు రావడం జరిగిందని, మంగళవారం 148మంది రైతులకు ఇవ్వడం జరిగిందని, అలాగే ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రారంభించబడిన గుండ్లపల్లి గ్రామంలో 554మంది రైతులకు గాను, 419మంది రైతులకు ఇవ్వడం జరిగిందని, తొందరలో మిగిలిన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడం జరుగుతుందని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి గురుబ్రహ్మ, వీఆర్వో ఎర్రిస్వామి, టిడిపి నాయకులు సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, ఎర్రి స్వామి, వెంకటస్వామి, సుబ్బన్న, గోపాల్, సుబ్బయ్య, చల్ల నరసింహులు, పోలూరు రమేష్, తమ్మినేని జయరాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డిపిఓ నాగరాజ నాయుడు ఆగ్రహం..

▸▸ మొదటి పేజీ తరువాయి

కార్యదర్శులకి పారిశుధ్యం పనులను సక్రమంగా నిర్వహించాలని లేని పక్షంలో నెలలో వచ్చే ఐ వి ఆర్ ఎస్ కాలింగ్ లో తక్కువ ప్రోగ్రెస్ వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే జిల్లాలోని డిడిఓ, డిఎల్పిఓ, డిప్యూటీ ఎంపీడీఓ లకి పంచాయితీ కార్యదర్శుల రోజువారీ పనితీరుపై పర్యవేక్షించాలని డిపిఓ ఆదేశించారు.

**బెన్నెకల్ పంచాయతీ కార్యదర్శి పై సస్పెన్షన్ కి జిల్లా కలెక్టర్ కి సిఫారసు చేసిన డీపీఓ :** పంచాయతీ విధుల్లో భాగంగా శానిటేషన్, హౌస్ టాక్స్ కలెక్షన్ విధుల పట్ల అలసత్వం వహించిన కారణంగా రాష్ట్ర స్థాయిలో ప్రతి నెల నిర్వహించిన ఐ.వి.ఆర్.ఎస్ కాలింగ్ లో జనవరి నెలకి సంబంధించిన రిపోర్ట్ లో పూర్ పెర్ఫార్మెన్స్ చూపించిన సందర్భంగా, పారిశుద్ధ్యం కార్యక్రమం సరిగా నిర్వహించని కారణం గా జిల్లాలో పూర్తి నిర్లక్ష్యం గా ఉన్న బెన్నేకల్ గ్రామం కణేకల్ మండలం పంచాయతీ కార్యదర్శి తిరుమల రెడ్డి ని సస్పెన్షన్ చేయడానికి జిల్లా కలెక్టర్ కి డిపిఓ నాగరాజ నాయుడు సిఫార్సు చేశారు.



## గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : గ్రామాలను అభివృద్ధి దిశగా నడిపిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కృషి చేస్తుంటే, ఎంపీపీ ఎన్నిక బొమ్మనహాల్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలి ఎన్నికలో కూటమి పార్టీ అరాచక పరాకాష్టకు చేరాయని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఎన్నికలు నిర్వహించుకున్నారని మాజీ ఎంపీ తలారిరంగయ్య, నియోజకవర్గ సమన్వకర్త మెట్టు గోవిందరెడ్డి ఆరోపించడం సిగ్గుచేటుగా ఉందని బొమ్మనహాల్ టిడిపి నాయకులు ఆరోపించారు. మంగళవారం బొమ్మనహాల్ మండలం ఎల్బీనగర్లో ఎంపీపీ నివాసంలో సింగల్ విండో అధ్యక్షుడు కొత్తపల్లి మల్లికార్జున, ఎంపీపీ ముల్లంగి నాగవేణి, మాజీ జెడ్పిటిసి కుమ్మరి మల్లి, మండల కన్వీనర్ బలరాం రెడ్డి, తుంగభద్ర ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి, ఎంపీపీ భర్త ముల్లంగి నారాయణస్వామి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ఎంపీటీసీలు మీకు మద్దతు ఉంటే గోవాకు ఎందుకు పిలుచుకుపోయారని మహిళ ఎంపీటీసీ రాకపోతే వారి భర్తలను తీసుకుపోయారని. మెట్టు గోవిందరెడ్డి తన ఉనికిని కాపాడుకొనడానికే ఇలా చేస్తున్నాడని వారు ఆరోపించారు. ఈ చిన్న సంఘటనాన్ని వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి దృష్టి కూడా తీసుకువెళ్లారన్నారు. ఈ ఎన్నిక స్వచ్ఛయుతమైన పారదర్శకంగా జరిగాయని వారన్నారు. ప్రశాంతంగా జరిగిపోయిన ఎంపీపీ ఎన్నికను రాజకీయ లబ్ధి కోసం వినిగించుకోవాలని వైకాపా కుట్రపనిందని వారు అగ్రహం వ్యక్తం చేశారు. తమ ఎమ్మెల్యే పై ఏదో విధంగా బురద చల్లే ప్రయత్నం మినహా మరొకటి కాదన్నారు. నియోజకవర్గంలో కూటిమి ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుంటే వైకాపా నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని వారు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ సి నాయకుడు మల్లన్న, టిడిపి నాయకులు నాగరాజు స్వామి, దిలీప్, లేపాక్ష, కాసిం, _ చెప్ప, కావలి రాము తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఘర్షణ

▸▸ మొదటి పేజీ తరువాయి

**మద్యం మత్తులో బీభత్సం:** అక్కడ విధులు నిర్వహిస్తున్న ఆమె కోసం మద్యం మత్తులో వచ్చిన సదరు వ్యక్తి బీభత్సం సృష్టించాడు. ఆమెతో ఘర్షణకు దిగిన నేపథ్యంలో ఏకంగా ఓపి వద్ద ఉన్న కంప్యూటర్ సిస్టం ను పూర్తిగా ధ్వంసం చేసి బీభత్సం సృష్టించాడు. మంగళవారం ఉదయం విధులకు హాజరయ్యేంతవరకు కనీసం విషయం తెలియని దౌర్భాగ్యమైన పరిస్థితి అక్కడ నెలకొంది. అక్కడి సిబ్బంది సెక్యూరిటీ తమ అసాంఘిక కార్యకలాపాలకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిలయంగా చేసుకున్నారని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్కడ విధులు నిర్వహిస్తున్న వారిని ఆసుపత్రికి మార్చిన అక్కడ ఏమాత్రం మార్పు అనేది రావడం లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చెందిన పెద్దలు కేవలం తమ కార్యాలయాలకే పరిమితం అవుతూ ఆసుపత్రిని పూర్తిగా గాలికి వదిలేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉన్నతాధికారి ఇటీవల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అధికారిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒక్కరోజు కూడా ఆసుపత్రిని పర్యవేక్షంచని దౌర్భాగ్యంగా వ్యవహరించాడు. తన తీరునే ఇప్పుడు ఉన్న అధికార యంత్రాంగం కూడా కొనసాగిస్తున్న నేపథ్యంలో ఇలాంటి వ్యవహారాలు రోజు చోటు చేసుకుంటున్నాయని విమర్శిస్తున్నారు. అక్కడి అధికారులకు అక్కడ ఉన్న వారి లోసుగుల కారణంగా ఈ వ్యవహారం సాగుతోందని విమర్శిస్తున్నారు.

**పోలీస్ స్టేషన్ కు చేరిన పంచాయతీ :** సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సోమవారం రాత్రి చోటు చేసుకున్న ఘటనకు సంబంధించి మద్యం మత్తులో ఉన్న వ్యక్తిని పోలీసులు వ్యయ ప్రయాసాలతో అతనిని అదుపులోకి తీసుకున్నారు. అసలు ఆసుపత్రి ప్రాంగణంలోకి వచ్చేందుకు అతనికి అవకాశం ఎవరు కల్పించారు. అక్కడి మొత్తం వ్యవహారం అతనికి ఎలా తెలిసింది అనే అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అక్కడ సెక్యూరిటీ సిబ్బంది ఏమి చేస్తున్నారు వారి విధులు నిర్వర్తించకుండా ఎక్కడికి వెళ్లిపోయారు అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి అనుబంధంగా కొనసాగుతున్న ఈ ఆసుపత్రిలో ఎందుకింత దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**పర్యవేక్షంచని అధికారులు :** సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి అక్కడి వైద్యులు కేవలం నామ మాత్రపు విధులు నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్కడ విధులు నిర్వహిస్తూ నగరంలోని పలు ప్రైవేటు వైద్యశాలలో విధులు నిర్వహిస్తూ ఆసుపత్రిని పూర్తిగా గాలికి వదిలేసారని దీంతో అక్కడ ఏమి జరిగినా వారు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. దీనికితోడు కనీస పర్యవేక్షణ కూడా చేకుండా ఆసుపత్రిలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా దర్శనమిస్తోంది. గతంలోనూ అనేక అసాంఘిక కార్యకలాపాలు అక్కడ పెద్ద ఎత్తున చోటుచేసుకుంటున్న ఎవరు పట్టించుకోకపోవడంతో జిల్లా కలెక్టర్ స్వయానా వెళ్లి పర్యవేక్షంచి చర్యలు తీసుకున్నారు. లక్షలకు లక్షలు సెక్యూరిటీ సిబ్బందికి ధారాదత్తం చేస్తున్న అధికార యంత్రాంగం ఒక్క నిమిషం ఆలోచించకుండా వారికి నిధులను కట్టబెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో అనేకమంది పెద్ద తలకాయల వ్యవహారం ఉండడంతో గుట్టుచప్పుడు కాకుండా ఉండేందుకు పెద్ద ఎత్తున విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. రానున్న కాలంలో మరిన్ని ఘోరాలు అక్కడ చూడాల్సి వస్తుందని విమర్శిస్తున్నారు.

# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలువ



**గుమ్మగట్ట,మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో మరణించిన చాకలి వీరేశ్ కుటుంబానికి 4 లక్షల రూపాయలు ప్రమాద బీమా అందించిన రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు గుమ్మగట్ట మండలం గలగల గ్రామ నివాసి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చాకలి వీరేశ్ కుటుంబానికి నాలుగు లక్షల ప్రమాద బీమా మంజూరైంది పీఎం జీవన జ్యోతి యోజన ద్వారా నామిని గీతమ్మ ఖాతాలో రెండు లక్షలు జమ కాగా మరో రెండు లక్షల చెక్కును నామిని గీతమ్మకు అందించిన రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మరియు యువ నేత భరత్ చేతుల మీదుగా అందించారు ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న, బెలోడు సంజీవ, పైదొడ్డి రాజు, బంజాబయ్య, లోకేష్, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు

# రాకెట్లలో ఉచిత వైద్య శిబిరాలు

### - వైద్యాధికారి డాక్టర్ పావని



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని రాకెట్ల గ్రామంలో రెండు రోజులపాటు జరగనున్న జాతరను ( ఊరిదేవర ) పురస్కరించుకొని గ్రామంలో మూడు చోట్ల వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మంగళవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను లాంచనంగా ప్రారంభించారు. వైద్యాధికారి మాట్లాడుతూ జాతరకు పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చే జనం కోసం మూడు చోట్ల ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్తులతో పాటు ఊరి దేవరకు తరలివచ్చే జనం వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని పాత సచివాలయం, ఆర్ డి టి పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అక్కడ వైద్య సేవలతో పాటు మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సిహెచ్ఓ నాగ రంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. ఎండి షఫీ, హెల్త్ సూపర్వైజర్ శేఖర్ వైద్య శిబిరాలను పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షంచారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లు నిమ్మల వెంకటేష్, రమేష్, ఏఎన్ఎం ఆశాజ్యోతి, సి హెచ్ ఓ లు భారతి, రూప, నాగ స్వరూప, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాను చదివిన పాఠశాలకు 10 ఫ్యాన్లు ఇచ్చిన పూర్వ విద్యార్థి



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** చింతర్లపల్లి గ్రామానికి చెందిన బసవరాజు ప్రస్తుతం అనంతపురంలో లా చదువుతున్నాడు. వాళ్ళ నాన్న చింతర్లపల్లి కరిడి ధనంజయ సంవత్సరం క్రితం మంగళవారం స్వర్గస్తులయ్యారు. వాళ్ల నాన్న జ్ఞాపకార్థం మొదటి వర్ధంతి రోజున తాను చదువుకున్న శెట్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాఠశాల ప్రధానోపాధ్యాయులను మా నాన్న జ్ఞాపకార్థం నేను చదువుకున్న పాఠశాలకు ఏదైనా సహాయం చేయాలని అనుకున్నాను నాకు అవకాశం ఇవ్వండి అని అడగగా వెంటనే వారు అంగీకరించడం పాఠశాల అవసరాన్ని కూడా వారి ద్వారా తెలుసుకొని 20 వేల రూపాయలు విలువ కలిగిన 10 సీలింగ్ ఫ్యాన్స్ వాళ్ల నాన్న జ్ఞాపకార్థం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏంఈఓ శ్రీధర్ మాట్లాడుతూ గతంలో బచ్చేహల్లి గొల్లదొడ్డి పాఠశాలకు ఇదివరకే 26000 రూపాయలు వాటర్ ప్యూరిఫైడ్ అందించడం, ఇప్పుడు హైస్కూల్ కు ఫ్యాన్ లు ఇవ్వడం శుభపరిణామం. చిన్న వయసులోనే సేవా దృక్పథం అలవర్చుకున్నావు, ఇలాగే ముందుకు సాగాలని సూచించారు. మీలాంటి కుమారులు మీ నాన్నకు ఉండటం అదృష్టం అని హెడ్మాస్టర్ ఫిరోజ్ బసవరాజును అభినందించారు. లా చదువుతున్నావు భవిష్యత్తులో నువ్వు ఎంచుకున్న అడ్వకేట్ వృత్తిలో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీధర్, హెచ్ ఎం ఫిరోజ్ ఖాన్, ఎస్ ఎం సి చైర్మన్ తిప్పేస్వామి, వైస్ చైర్మన్ చింతర్లపల్లి రామచంద్ర, బచ్చే హల్లి గొల్లలదొడ్డి ఉపాధ్యాయుడు మంజునాథ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్గికి ఆహుతైన నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న, డ్రిప్పు

### రూ.4 లక్షలు నష్టం జరిగిందంటూ రైతు ఆందోళన

### చేతికొచ్చిన పంట అందక.. కన్నీరు మున్నీరైన రైతు బోగేష్ చౌదరి





**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** నాలుగు ఎకరాల మొక్కజొన్న, డ్రిప్పు అగ్గికి ఆహుతైందని, దాదాపుగా నాలుగు లక్షల నష్టం జరిగిందని, చేతికి వచ్చిన పంట అందక కాలిపోయిందని రైతు బోగేష్ చౌదరి కన్నీరు మున్నీరయ్యారు. రూరల్ పరిధిలోని బట్వాన్పల్లి గ్రామానికి చెందిన బోగేష్ చౌదరి అనే తనకున్న నాలుగు ఎకరాల పొలంలో మొక్కజొన్న, డ్రిప్పు కాలిపోయిందని, రైతు ఆందోళన చెందారు. ఈ సందర్భంగా సూర్య మేజర్ న్యూస్ తో రైతు భోగేష్ చౌదరి మాట్లాడుతూ నాలుగు ఎకరాల పొలంలో మొక్కజొన్న సాగు, డ్రిప్పును ఏర్పాటు చేశామని, వారంలో చేతికందే పంటను కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా చేశారని, దాదాపుగా నాలుగు లక్షల పంట నష్టం జరిగిందని, రైతు ఆందోళన చెందారు. చేతికి అందాల్సిన పంట కాలిపోవడంతో సంబంధిత అధికారులు విచారణ చేపట్టి, నష్ట పరిహారం అందే విధంగా సంబంధిత అధికారులు స్పందించాలని రైతు కోరారు. ఈ విషయం ఎమ్మెల్యే సురేంద్రబాబు దృష్టికి తీస్తుళ్తామని, ఉన్న నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న సాగు కోసం నాలుగు లక్షల దాకా ఖర్చు చేశామని, ఎమ్మెల్యే స్పందించి మాకు న్యాయం చేయాలని రైతు భోగేష్ చౌదరి విజ్ఞప్తి చేశారు.



# న్యూమోనియా వ్యాధిని తరిమికొడదాం

### వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** న్యూమోనియా ప్రమాదకరమైన వ్యాధి అని, చిన్నారుల మరణాలకు శాపంగా మారిన న్యూమోనియా వ్యాధిని సమూలంగా తరిమికొట్టాలని వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి పిలుపునిచ్చారు. మంగళవారం వజ్రకరూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి ఆధ్వర్యంలో ఆశా డే సమీక్ష సమావేశం నిర్వహించారు. డాక్టర్లు మాట్లాడుతూ చిన్నారుల మరణాలకు న్యూమోనియా వ్యాధి శాపంగా మారిందని, వ్యాధి లక్షణాలు కనిపిస్తే ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. దగ్గు, జలుబు ఎక్కువగా ఉండడం, శ్వాస తీసుకునే సమయంలో డొక్కలు ఎగురవేయడం, అధిక జ్వరంతో ఉండడం లాంటివి న్యూమోనియా లక్షణాలుగా గుర్తు చేశారు. వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు స్వచ్ఛంద కార్యకర్తలు, ప్రజలు, వైద్య సిబ్బంది తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. గడపగడపకు వెళ్లి తల్లి, బిడ్డ సంరక్షణ పై ఆశా కార్యకర్తలు ప్రత్యేక చొరవ చూపాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మదేవి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, సూపర్వైజర్లు సుశీలమ్మ, నాగ శంకర్, హెల్త్ అసిస్టెంట్లు నాగరాజు, సంపత్ కుమార్, సీనియర్ ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 10నుంచి సంక్రాంతి సెలవులు

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులు ఖరారు చేశారు. ఈ నెల 10 నుంచి 18 వరకు సంక్రాంతికి సెలవులు ప్రకటించారు. 19వ తేదీ పాఠశాలలో తెరుచుకుంటున్నాయి. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఈ సెలవులు వర్తిస్తున్నాయి.

# అభివృద్ధి పనులకు భూమి పూజ



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రజాపురం అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల అభివృద్ధి పనులకు మంగళవారం గుమ్మనూరు ఈశ్వర్ భూమి పూజ చేశారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆయన తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు రూ.60లక్షలతో మౌలిక సదుపాయాల కోసం కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్య వైద్యం కోసం పెద్దపీటను వస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, పాఠశాల ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో రాజకీయం చేయొద్దు



**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** కురుబ కులస్తుల పేరు చెప్పుకొని రాజకీయం చేయొద్దని కురుబ సంఘం నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా కురువ సంఘం నాయకులు మల్లన్న, దిలీప్ కంచప్ప చిక్కన్న మాట్లాడుతూ హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కురుబ కులస్తులను అడ్డుపెట్టుకొని పార్టీని చెప్పుకోవద్దు, పార్టీలో నీ పని నువ్వు చేసుకో కానీ కులాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేయొద్దని వారు సూచించారు. ఇప్పటికే నువ్వు చేసిన దుర్మార్గ పనికి మేము కురువ కులస్తులు అని చెప్పుకోవడానికి సిగ్గు పడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ కులస్తులు పాల్గొన్నారు.

## గవి మఠం బాడుగ చెల్లింపునకు నిరాకరణ

### గవి మఠం సిబ్బందిని అడ్డుకున్న దుకాణదారులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని గవి మఠానికి చెందిన ఉపమఠం కర్ణాటక రాష్ట్రం తుముకూరు కేంద్రంగా ఉన్న దుకాణాల వసూళ్లకు వెళ్ళిన గవి మఠం సిబ్బందిని దుకాణదారులు అడ్డుకున్నట్లు సహాయ కమిషనర్ అండ్ మేనేజర్ రాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ రాణి మాట్లాడుతూ గవి మఠానికి చెందిన కర్ణాటక రాష్ట్రం తుముకూరులో ఉన్న దుకాణాల అద్దె వసూళ్లకు వెళ్లిన తనతోపాటు సిబ్బందిని స్థానిక దుకాణదారులు అడ్డుకున్నట్లు తెలిపారు. బాడుగలు చెల్లించేందుకు ససేమిరా అంటూ నిరాకరిస్తున్నారని వాపోయారు. కనీసం నోటీసులు తీసుకోకుండా సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించినట్లు చెప్పారు. అద్దె చెల్లింపు తిరస్కరణ పూర్తిస్థాయి నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుళ్తున్నట్లు గవి మఠం సహాయ కమిషనర్ రాణి విలేకరులకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, మధు, నారాయణస్వామి పాల్గొన్నారు.

## పత్రికలకు పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలి

### క్యాలెండ్ ఆవిష్కరణలో అర్బన్ సీఐ జయానాయక్



రాయదుర్గం, మేజర్ న్యూస్: వార్తలు, విశ్లేషణల ప్రచురణలో పత్రికలకు పారదర్శకత, జవాబుదారితనం ఉండాలని రాయదుర్గం అర్బన్ సీఐ జయానాయక్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఆయన ఎస్ఐ సురేష్, ఏఎస్ఐ భాస్కర్ తో కలిసి ‹నేటి దినపత్రిక సూర్య› క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సమస్యలను, సవాళ్లను ఎదుర్కొని సమాచారాన్ని సేకరించి, వార్తగా మలిచి నిష్పక్షపాతంగా ప్రజలకు అందిస్తే, ప్రజలు చైతన్యవంతులు అవుతారన్నారు. పత్రికలు ప్రభుత్వాల తప్పులను ఎత్తిచూపుతూ ప్రజల పక్షన నిలబడతాయి కావున, వీటిని ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా భావిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో‹ నేటి దినపత్రిక సూర్య‹ రాయదుర్గం ఆర్సీ ఇంచార్జ్ పసుపులేటి వన్నప్ప రాయల్, రూరల్ విలేకరి మహంతేష్ నాయక్, గుమ్మగట్ట విలేకరి పెన్నయ్య, ఎంపీటీసీ గంగాధర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సంక్రాంతి క్రికెట్ క్రీడా సంబరాలు ప్రారంభం...!

### - బ్యాటింగ్ తో మ్యాచ్ ప్రారంభించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



తాడిపత్రి, మేజర్ న్యూస్: పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం క్రిట్ క్రీడా సంబరాలు ప్రారంభమ య్యాయి. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని జెసి క్రిట్ టోర్నమెంట్ సీజన్- 4 లో భాగంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రిట్ ఆడి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న క్రిట్ పోటీల్లో భాగంగా ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుండి పట్టణం వరకు క్రిట్ క్రీడాకారులు ప్రతిభ నిరూపించుకోవడానికి ఇది ఒక వేదిక అన్నారు. అనంతరం క్రిట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతికి క్రిట్ పోటీలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మొత్తం 36 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి 1 లక్ష,రెండో బహుమతి 60వేలు,మూడో బహుమతి 40 వేలు నిర్ణయించినట్లు తెలిపారు. గొప్ప క్రికెటర్లుగా ఎదగడానికి ఇది ఒక మంచి అవకాశం అని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే త్వరలోనే మహిళా క్రికెట్ లింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా క్రికెటర్లను కూడా ప్రోత్సహించే బాధ్యత ఎమ్మెల్యే జేసీ తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతపురం, కర్నూలు జిల్లాల మహిళలు టోర్నీ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి, బిజెపి నాయకులు ప్రతాపరెడ్డి, రంగనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ భూమా నాగరాగిణి, మున్సిపల్ వైస్ చైర్మన్లు, టిడిపి కౌన్సిలర్లు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రైతన్నను రాజుగా చూడాలనే

# అనేక పథకాలు

### గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : రైతన్నను రాజుగా చూడాలని కూటమి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని, అందుకే కందుల కొనుగోలును ప్రారంభించిందని ఎమ్మెల్యే అన్నారు. గుంతకల్ పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏపీ మార్క్ ఫెడ్, నా ఫెడ్ వారి ఆధ్వర్యంలో కందుల కొనుగోలు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, వారి సోదరుడు నారాయణస్వామి మంగళవారం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులను ఆదుకునే ప్రభుత్వం ఉంది అంటే అది ఎన్డీఏ కూటమి ప్రభుత్వమని తెలియజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ధర ఒక్క క్వింటం రూ. 8 వేల ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గం లో ఉండే రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతులు మాట్లాడుతూ ఇదివరకు ఎప్పుడు రైతులకు సరైన గిట్టుబాటు ధర అందేది కాదని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు గిట్టుబాటు ధర కల్పించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాంకి రైతులందరూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది బి.ఎస్ కృష్ణారెడ్డి, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, వ్యవసాయ అధికారిని లీనా వసుంధర, మార్కెట్ యార్డ్ చైర్మన్, కూటమి నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనంత మార్కెట్ యార్డ్ ప్రక్షాళన జరిగేనా.?

▸▸ మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నుండి ఇక్కడికి వ్యాపారులు కొనుగోలుదారులు వస్తుంటారు. అయినప్పటికీ.. వార్షిక లక్ష్యం మాత్రం రూ. 5 కోట్లే. గత ఏడాది అయితే 4.90 కోట్ల రూపాయలు లక్ష్యం గా నిర్దేశించుకోగా.. 4.27 కోట్ల రూపాయలు లక్ష్యన్ని చేరుకున్నారు. ప్రస్తుత ఏడాది 5 కోట్ల రూపాయలు లక్ష్యంగా నిర్ణయించుకోగా.. ఇప్పటివరకు 3.50 కోట్ల రూపాయల లక్ష్యన్ని చేరుకున్నారు. అనంత మార్కెట్ యార్డ్ లో 30 మండీల ద్వారా పండ్ల వ్యాపారస్తులున్నారు. మరో 30 మంది చీనికాయల వ్యాపారస్తులు ఉన్నారు. ఇక శనివారం గొర్రెలు మేకలు పొట్టేళ్ల సంత జరుగుతుంది. ఆదివారం ఆవులు, ఎద్దులు, ఎనుముల సంత జరుగుతుంది. రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఇక్కడి చీని కాయల యార్డుగా పేరు గడించింది. అయినప్పటికీ ఏముంది గర్వ కారణం.. సమస్తం అవినీతి పీడనం.. అన్నట్టుగా వ్యవహారం మారడంతో ఆదాయం ఎంత వస్తున్న.. అధికారికంగా చూపేది ఆ ఐదు కోట్ల రూపాయలే.

**రెండు పుస్తకాల ద్వంద వైఖరి అరికడితే కోట్లల్లో ఆదాయం..**

అనంత మార్కెట్ యార్డ్ లో ఆదాయానికి ఏ మాత్రం లోటు లేదు. కావలసిందల్లా పాలకులు, అధికారుల్లో చిత్తశుద్ధి మాత్రమే. ఇక్కడ ఏ వ్యాపారం జరిగినా.. రెండు పుస్తకాలు మనుగడలో ఉంటాయని ప్రత్యేకంగా మరి ముఖ్యంగా ఘంటాపదంగా చెప్పాల్సిన పని లేదు. కార్యాలయంలో వార్షిక ఆదాయానికి జమ అయ్యే పుస్తకం ఒకటైతే.. చేతివాటం ప్రదర్శించే పుస్తకం మరొకటి. ఈ కారణంగానే అనంత మార్కెట్ యార్డ్ ఆదాయం ఐదు కోట్ల రూపాయలకు మించదు. మించే పరిస్థితి కనిపించదు.

**నూతన చైర్పర్సన్ బల్లాపల్లవికి సమస్యల స్వాగతం..**

నూతన చైర్ పర్సన్ బల్ల పల్లవి, నూతన కార్యవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే వారికి మాత్రం సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. పాత గోడౌన్లను కూల్చివేయడం ద్వారా జంతువుల సంతకు స్థల లేమి సమస్యను నివారించవచ్చు. అలాగే కాటా టెండర్ల విషయంలో అవినీతి కి ఆస్కారం లేకుండా చేయాల్సి ఉంది. రెండు పుస్తకాల ద్వంద వైఖరిని నివారిస్తే అనంత మార్కెట్ యార్డ్ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. రెండవ అతిపెద్ద మార్కెట్ అయిన చీనికాయల యార్డ్ ను మరింత అభివృద్ధి చేయడం ద్వారా ఓవైపు ఆదాయం.. మరోవైపు రైతులకు మెరుగైన మార్కెటింగ్ సేవలు కల్పించాల్సి ఉంది. మార్కెట్ యార్డ్ వెనుక భాగంలో అసాంఘిక కార్యకలాపాలను నివారించడంతోపాటు, ప్రహరీ గోడ మరమ్మతులు చేపట్టాల్సి ఉంటుంది. కూటమి ప్రభుత్వంలో చిత్తశుద్ధితో పనిచేస్తే అనంత మార్కెట్ యార్డ్ అభివృద్ధి పథన పయనిస్తుందనలో సందేహమే లేదు. మరి నూతన చైర్పర్సన్ బల్ల పల్లవి అనంత మార్కెట్ యార్డ్ ను ప్రక్షళన చేసేరా..?

## బెస్తరపల్లిలో అంబరాన్నంటిన సంబరాలు

- 103 సంవత్సరాల తర్వాత సవరమ్మ జాతర.
- మూడురాష్ట్రాల భక్తుల రాక.
- జీకే ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు.



కుందుర్పి (మేజర్ న్యూస్) : మండలపరిధిలోని బెస్తరపల్లి గ్రామంలో సవారమ్మ జాతరలో భాగంగా కన్నులపండుగగా సంబరాలు ఏర్పాటుచేశారు. 100 సంవత్సరాల తర్వాత జరగనున్న జాతర మహెూత్స వంలో మండలం నుండే కాకుండా ఆంధ్ర,కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి అధికసంఖ్యలో భక్తులు వస్తున్నారు. ఈజాతర మహెూత్సవంలో స్థానికులు, బడుగు,బలహీన వర్గాలనేత, ప్రముఖ పారిశ్రామికవేత్త జీకే కృష్ణమూర్తి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 100 సంవత్సరాల క్రితం గ్రామంలో కరువు, కాటకాలు, అంటువ్యాధులు రాకుండా గ్రామప్రజలు వాటి బారిన పడకుండా గ్రామరక్షణ కోసం ప్రజలందరూసవారమకు ప్రత్యేక పూజలుచేస్తే గ్రామ ప్రజలను ఆమె రక్షస్తుందని, సమృద్ధి వర్షాలతో మంచి పంటలు దిగుబడితో ప్రజలు సుఖసంతోషలతో ఉంటారనేది గ్రామప్రజల నమ్మకం. అందులో భాగంగానే ప్రతిసంవత్సరం జనవరిలో గ్రామదేవత సవరమా జాతరమహెూత్సవం నిర్వహించేవారు. కొంతకాలం ఆగినజాతర తిరిగిప్రారంభ మైంది వందేళ్ళ చరిత్ర కలిగిన సవరమ్మజాతర ఈసంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం ఉదయం వందలాది మందిమహిళలు పూర్ణ కుంభాలతో అంగరంగ వైభవంగా గ్రామ ప్రధానవీధుల గుండా ఊరేగింపుగా వచ్చి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఇదేగ్రామానికి చెందిన ప్రముఖపారిశ్రామిక వేత్త జీకే కృష్ణమూర్తి సవరమ్మ జాతర సందర్భంగా పలు రాష్ట్రాల నుండి పలువురు శ్రామికవేత్తలతో పాటు అనేకమంది పెద్దలను నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలను ఈకార్యక్రమానికి ఆహ్వానించారు. వారందరి సౌకర్యార్థం గ్రామశివా రులో భోజనాల కోసం పెద్దఎత్తున ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కర్ణాటకలోని శివమొగ్గ వంటవారిచే ప్రత్యేకవంటకాలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కృష్ణమూర్తి తనస్వగృహంలో. కుటుంబ సభ్యులతో కలిసి చండీయాగం, గణపతి హెూమం లాంటి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. జాతర సందర్భంగా గ్రామశీ ఎటు చూసినా ఫ్లెక్సీలతో నిండి పోయింది. వేలసంఖ్యలో ప్రజలు రావడంతో బెస్తరపల్లి ప్రజలతో కిక్కిరిసిపోయింది. కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్ కుందుర్పిఎస్ఐ మహేష్, కళ్యాణదుర్గం,శెట్టూరు, కంబదూరు ఎస్సైలు నగేష్, సుమన్,లోకేష్, ఆధ్వర్యంలో 70 మంది పోలీసుసిబ్బంది ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## ఆర్అండ్బిలో అవకతవకలు...

▸▸ మొదటి పేజీ తరువాయి

**జిల్లా కలెక్టర్ కూ టోకరా..!! :** జిల్లా కలెక్టర్ కండిషనల్ అపాయింట్మెంట్ కింద జూనియర్ అసిస్టెంట్ గా విధుల్లో చేరిన ఓ మహిళ ఉద్యోగిని ఐదు సంవత్సరాలలో డిగ్రీ పాస్ కాకపోయినప్పటికీ అనంతపురం ఆర్ అండ్ బి సర్కిల్ అధికారులు పదోన్నతి కల్పించారు. జిల్లా కలెక్టర్ కు తప్పనిసరిగా లెటర్ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ.. లెక్కలేని తనంతో జిల్లా కలెక్టర్ కూ టోకరా.. ఇచ్చిన ఘనులు ఈ కార్యాలయంలో పనిచేసిన వారే.




**ఓ మహిళ అధికారిని కక్ష సాధింపుతో కారుణ్య నియామకం పొందలేకపోయిన మైనారిటీ కుటుంబం... :** కదిరి ఆర్ అండ్ బి పరిధిలో గ్యాంగ్ మ్యాన్ గా పనిచేస్తున్న ఓ మైనార్టీ ఉద్యోగి మృతి చెందితే ఆయన కుటుంబంలోని వ్యక్తికి కారుణ్య నియామకం చేయాల్సి ఉంది. అయితే ఓ మహిళ అధికారిని కక్ష సాధింపు వల్ల ఆ కుటుంబంలోని వ్యక్తికి ఉద్యోగం రాకుండా పోయింది.



# రక్షించాల్సిన వారే ఆక్రమిస్తున్నారు..!

## ఇరిగేషన్ కార్యాలయం ఎదుటనే భూ ఆక్రమణ

**పుట్టపర్తి రూరల్. మేజర్ న్యూస్:** తన పరిధిలోని ఇరిగేషన్ భూములను ఇతరులు ఎవరు ఆక్రమించకుండా రక్షించాల్సిన ఆ ప్రతినిదే ఇరిగేషన్ భూమిని ఆక్రమించి భవన నిర్మాణం చేపట్టారు. వివరాలలోకి వెళితే.. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని యనమలపల్లి ఇరిగేషన్ కార్యాలయం ఎదుట ఎనుములపల్లి చెరువు ముంపు భూమిలో చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న ఆ ప్రతినిధి భూమిని ఆక్రమించి భవన నిర్మాణాలు చేపట్టారు. ఎనుము లపల్లి ప్రధాన రహదారి పక్కన కల ఆ ప్రతినిధి తనకు చెందిన భవనాల పైకప్పును తొలగించి పునర్నిర్మాణం పనులు చేపట్టాడు. ముందువైపు పనులు చేపట్టిన ప్రజా ప్రతినిధి వెనుక వైపు కల ఎనమలపల్లి చెరువు ముంపు భూమిని ఆక్రమించి పనుల ప్రారంభించారు. ఇరిగేషన్ కార్యాలయం ఎదుటనే యతేచ్ఛగా పనులు ప్రారంభం కావడంతో ఆ శాఖ అధికారులు విస్తు పోయారు. చెరువు ముంపు భూమిని ఆక్రమించి వాటికి పరదాలు కట్టి పనులు ప్రారంభించడంతో అధికారులు అప్పటికప్పుడు మేల్కొన్నారు. ఇరిగేషన్ భూములలో ఎలాంటి నిర్మాణాలు చేపట్ట రాదని సంబంధిత అధికారులు ఆ ప్రజాప్రతినిధికి సూచించగా ఈ భూమి తనకు చెందినదని, భూమిపై తనకు హక్కులు ఉన్నాయంటూ పేర్కొనడం గమనార్హం. శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకల సందర్భంగా చెరువు ముంపు ప్రాంతాన్ని మట్టితో పూడ్చి వేయడంతో అందులో కల వంక సైతం పూడిపోయింది.

ఇదే అదునుగా భావించిన ఆ ప్రతినిధి దాదాపు రెండు సెం ట్లు భూమిని ఆక్రమించి భవన నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయంపై ఇరిగే షన్ డిఈ గంగాధర్ మాట్లాడుతూ చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఉన్న వ్యక్తి చెరువు ముంపు భూమిని ఆక్రమించి భవన నిర్మాణాలు చేపట్టగా, తాము ఆ నిర్మాణాలను అడ్డుకొని పనులు నిలిపి వేయించామన్నారు. ఈ విషయాన్ని తమ ఉన్నతాధికారులకు సైతం తెలియజేశామన్నారు. ఇరిగేషన్ భూములలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని సంబంధిత ప్రజా ప్రతినిధికి సూచించామన్నారు.

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలిగా ఎన్టీ రామాంజనమ్మ నియామకం



**హిందూపురం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలిగా తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రధాన కార్యదర్శి ఎన్టీ రామాంజనమ్మను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రోత్సాహంతో అభివృద్ధి కోసం తన వంతు కృషి చేశానని ఎన్టీ రామాంజనమ్మ తెలిపారు. ఈ నియామకానికి హిందూపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆశీస్సులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువగలం అధినేత నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీసీ సంక్షమ శాఖ మంత్రి సవిత, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు లాంటి నాయకుల సహాయ సహకారాలు అమూల్యమని ఆమె పేర్కొన్నారు.వీరందరికీ హృదయపూర్వక నమస్కారాలు అని ఎన్టీ రామాంజనమ్మ చెప్పుకొచ్చారు.

## బెంగళూరు - విజయవాడ జాతీయ రహదారి పనులు పరిశీలించిన

### కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** బెంగళూరు- విజయవాడ ఎకనామిక్ కారిడార్ లో భాగంగా మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా లోని పుట్టపర్తి మండలం వానవోలు వంకరకుంట మధ్య జాతీయ రహదారి 544 జి ప్యాకేజీ 2 లో చేపట్టిన జాతీయ రహదారి పనులు జిల్లా ఎస్పీ ఎస్స.తీష్ కుమార్ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ పరిశీలించారు.జాతీయ రహదారి 544 జి బెంగుళూరు- విజయవాడ ఎకనమిక్ కారిడార్ పై నాలుగు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ లను సాధించ డానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు రాజ్ ఫత్ ఇన్ఫ్రాక్రాన్ ప్రయివేట్ లిమిటెడ్ సిఎండి జగదీష్ కదం కలెక్టర్, ఎస్పీలకు వివరించారు.ఈ సందర్భంగా రహదారి నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని మొత్తం కలియ తిరిగి పరిశీలించారు. 52 కిలోమీటర్ల దూరం కంటి న్యుయస్ బ్యిటు మనస్ రోడ్డును 7 రోజుల పాటు నిరంతరాయంగా నిర్మాణాన్ని సాగించి రికార్డు సాధిస్తామన్న ధీమాను నిర్మాణ సంస్థ సిఎండి వ్యక్తం చేశారు.అలాగే తాము వేస్తున్న రోడ్డు 11.5 మీ వెడల్పు తో మూడు లేన్ల రోడ్డుగా ఉంటుందని ఇక ఈ మొత్తం దూరాన్ని సింగిల్ లేన్ గా పరగణిస్తే మొత్తం 156 కిలోమీటర్ల సింగిల్ లేన్ రోడ్డు అవుతుందని కలెక్టరుకు వివరించారు. ఇది తాము చేస్తున్న ఈ ప్రయత్నాలలో మొదటి రికార్డుకు సంబంధించినవని, అదేవిధంగా అత్యంత ఎక్కువ మొత్తంలో బ్యిటుమనస్ కాంక్రీట్ కు సంబంధించిన నిర్మాణ సామగ్రిని వినియోగించడం అనేది తమ రెండవ రికార్డు అవుతుందని చెప్పారు. అలాగే 24 గంటలలో అత్యంత పొడవైన రోడ్డు నిర్మాణంలో కూడా రికార్డు సాధించడానికి ప్రయత్నిస్తున్నామని, దీంతో పాటూ 24 గంటలలో అత్యంత ఎక్కువ బ్యిటుమనస్ కాంక్రీట్ ను ఉపయోగించడం కూడా మరొక రికార్డు అవుతుందని ఇందుకు తమ ప్రయత్నాలు నిన్న ప్రారంభించినట్లు వివరించారు. ఈ భారీ కార్యక్రమంలో సుమా రు 600 మంది కి పైగా కార్మికులు, ఇంజనీర్లు పని చేస్తున్నట్లు అందరి సహకారంతో రికార్డులను సాధిస్తామన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. జాతీయ రహదారి నిర్మాణంలో జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, లక్ష్యం మేర నిర్ణీత సమయంలో రహదారి నిర్మాణాన్ని పూర్తి చేసి గిన్నిస్ రికార్డు సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి తాసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## 92.50 కోట్ల రూపాయలతో జరుగుతున్న రోడ్ల పనుల పరిశీలన



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో ఆటో నగర్ వద్ద సిమెంట్ కాంక్రీట్ ప్లాంట్ మరియు 3వ వార్డు, 9వ వార్డు, 17వ వార్డు నందు నూతన రోడ్ల పనులను మునిసిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, బాలాజీ లు పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్ కుమార్, దుర్గా మంజుల, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, దుర్గా నాని, బాబారెడ్డి, అమీన్, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, కాంట్రాక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా లేపాక్షిలో పర్యటించిన డివైఈవో



**లేపాక్ష మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లేపాక్ష లోని ఎన్ఎస్ఆర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను డివైఈవో జాన్ రెడ్డప్ప పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మొదట పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు ఆ తర్వాత పదో తరగతి విద్యార్థులకు 100 డేస్ యాక్షన్ ప్లాన్ మీద పరిశీలించారు లేపాక్ష మండలం జడ్పీహెచ్ఎస్ పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన లేపాక్ష మండలం లో పదో తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 నాగరాజు, ఎంఈఓ2 కులాయప్ప ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పార్థసారథి తనయుడు బికె సాయి కళ్యాణ్ కు ఘన స్వాగతం





**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి తనయుడు బికే సాయి కళ్యాణ్ కు ఘన స్వాగతం పలికారు. ఇంగ్లాండ్ లో ఉన్నత చదువులు పూర్తి చేసుకొని స్వదేశాన్ని రావడం తో పార్థసారథి అభిమానులు స్వాగతం పలికారు తెదేపా మండల ప్రధాన కార్యదర్శి అశ్వార్థరెడ్డి ప్రత్యేక వాహనలు ఏర్పాటు చేసుకొని టోల్ గెట్ వద్ద వెళ్లిప్రతేక గజమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వాహనాలలో ర్యాలీగా వెళ్లరు. అలాగే మాజీ కార్యదర్శి రాష్ట్ర యాదవ సంఘ కార్యదర్శి దేవ నరసింహప్ప ఎయిర్పోర్ట్ కు వెళ్లి పుష్ప సాయి కళ్యాణ్ కు పుష్ప గుచ్ఛం అందజేసిన స్వాగతం పలికారు ఈ కార్యక్రమం లో మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఫిరోజే బాషా నిలా కంఠ రెడ్డి నరసారం ప్రభాకర్ మాణిశేఖర్ రెడ్డి బాలాజీ రెడ్డిచెరువు పల్లి శ్రీనివాస్ నరేంద్ర రాజారెడ్డి వెంకట రంగ రెడ్డి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కదిరి కొండ వద్ద వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు

### ఎంపీడీవో పోలప్ప



**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లి సమీపాన ఉన్న కదిరి కొండ వద్ద కదిరి-రాయచోటి రహదారిపై కదిరి పట్టణానికి చెందిన కొందరు చైన్ వ్యర్థాలను పడేస్తున్నారని ఇకపై ఇక్కడ పడేస్తే వాటిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో పోలప్ప హెచ్చరించారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ తో కలిసి కదిరి కొండ వద్ద వేసిన వ్యర్థాలను జెసిబి ద్వారా తొలగింపు చర్యలు చేపట్టారు. సందర్భంగా మాట్లాడుతూ కదిరి కొండ చెట్టు ప్రతి శనివారం లక్ష్మనరసింహస్వామి భక్తులు గిరి ప్రదర్శన చేస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు చేపడుతున్నామని, కోడి వ్యర్థాలు, ఇళ్లలోని పాత సామాగ్రి, అరటిపండ్ల వ్యర్థ పదార్థాలు వేస్తున్నారని ఇకపై వేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఇప్పటికే పలుదపాలు పలువురికి హెచ్చరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ ఇబ్రహీం, వాటర్ మెన్ రామచంద్ర,శ్రీరాములు ఉన్నారు.

## హరిహర పుత్ర అయ్యప్ప స్వామికి అన్నాభిషేకం

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని అక్కమ్మగారి కొండల్లో వెలసిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి భక్తులు అన్నాభిషేకం నిర్వహించారు.కార్తీకమాసం మొదలుకొని నిత్య అన్నదానం దేవాలయంలో నిర్వహించారు. మంగళవారం ఆఖరి రోజు కావడంతో ఆ అయ్యప్ప స్వామికి అన్న అభిషేకం నిర్వహించి గ్రామంలోని ప్రజలకు మాలలు వేసిన స్వాములందరికీ అన్నదానం చేశారు. ప్రతి ఏటా ఆ అయ్యప్ప స్వామికి అన్నాభిషేకం చేస్తామని తెలిపారు ప్రతి సంవత్సరం అయ్యప్ప మాలలు వేసిన అయ్యప్ప భక్తులు ప్రతినిత్యము అన్న దానం చేస్తున్న గురు స్వామి అజంత స్వామికి భక్తులు, అయ్య ప్ప మాల ధారణ స్వాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



**చిలమత్తూరు మేజర్ న్యూస్:** శ్రీ నందమూరి బాలకృష్ణ గారి ఆదేశాల మేరకు ఈరోజు రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో మొరసలపల్లి గ్రామపంచాయతీ ఎర్రసింగేపల్లి రెవెన్యూ గ్రామానికి చెందినరీ సర్వే అయిన పొలాలకు సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలను సంబంధిత రైతులకు .ముదిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో కూటమి నాయకుల చేతులమీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, జనసేన ప్రవీణ్, బీజేపీ శ్రీనివాసులు, రంగా రెడ్డి, అంజనప్ప, బయప రెడ్డి, వేమనారాయణ,బాలాజీ, రమణ, అగ్గి శ్రీనివాసులు, శ్రీరామిరెడ్డి, డిష్ అంజి, విజయలక్ష్మ, మురళి, శ్రీరామ్ నాయక్ ,ఆంజనేయులు, డిప్యూటీ తహసిల్దార్ జగన్నాథ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జాయింట్ ఎల్పిఎంల సమస్యల పరిష్కార దిశగా ప్రత్యేక చర్యలు

**- ఆర్డిఓ మహేష్**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : రీ సర్వే తర్వాత పలు గ్రామాలలో ఏర్పడిన జాయింట్ ఎల్ పి ఎం లకు సంబంధించిన సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగిందని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా, సంబంధిత గ్రామాల్లో రైతులు, దరఖాస్తుదారుల నుండి జాయింట్ ఎల్ పి ఎం లకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి, అక్కడికక్కడే ఈ-ఫైల్ చేయించడం జరిగిందన్నారు. సమర్పించిన దరఖాస్తులను ఒక వారంలోపు పరిష్కరించి స్పష్టత ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌ను దశలవారీగా అన్ని గ్రామాలలో నిర్వహిస్తామని



తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జాయింట్ ఎల్ పి ఎంల సమస్యలకు త్వరితగతిన, పారదర్శకంగా పరిష్కారం లభిస్తున్నదని డివిజన్ లోని పలువురు రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని 32వ వార్డులోని అయ్యప్ప స్వామి గుడికి వెళ్లే రోడ్డును రూ.30.65 లక్షలతో సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ పనులకు మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మౌలిక వసతులు మెరుగు పరచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రోడ్లు, డ్రైన్ల నిర్మాణంతో ప్రజల జీవనం సులభతరం అవుతుందని తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలోని అన్ని వార్డుల్లో అవసరమైన అభివృద్ధి పనులు దశలవారీగా చేపడతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండి క్రిష్ణమూర్తి, టంకశాల హనుమంతు, రాజశేఖర్, యల్లప్ప, మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, డీఈ ఏఈలు పాల్గొన్నారు.



## బంగారంపేటలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం

**రబీ పంటల నమోదు తప్పనిసరి ఉ వ్యవసాయ అధికారులు**

తాడిమర్రి మేజర్ న్యూస్ :- మండలంలోని బంగారంపేట గ్రామంలో సోమవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్, ధర్మవరం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మనాయక్ పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వివిధ పంటలపై అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులు, రబీ సీజన్‌లో పంటల నిర్వహణ, దిగుబడి పెంపుకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు వివరించారు. రబీ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలను పారదర్శకంగా, సకాలంలో పంట నమోదు చేయించుకోవడం అత్యంత అవసరం అని సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మనాయక్ తెలిపారు. మండలంలో రబీ పంటల నమోదు పురోగతిని మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు తమ పంటలను తప్పనిసరిగా పంట నమోదు




చేయించుకోవాలని తెలిపారు. కందులకు క్వింటాల్‌కు రూ. 8,000 మద్దతు ధర నిర్ణయించనున్నట్లు వెల్లడించారు. కంది పంట సాగు చేసిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్, రైతు సేవా కేంద్ర సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు

## గంజాయిపై పోలీసుల ఉక్కుపాదం!!

**టీ కేఫ్‌లు, పాన్ షాప్‌లపై సర్ప్రైజ్ తనిఖీలు రంగంలోకి స్నిఫర్ డాగ్!!**
**4వ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.నగరంలో గంజాయి వినియోగం, అక్రమ నిల్వలు, రహస్య విక్రయాలను పూర్తిగా నిర్మూలించేందుకు అనంతపురం జిల్లా పోలీసులు కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. జిల్లా ఎస్పీ. జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం 4వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టీ కేఫ్‌లు, పాన్ షాప్‌లలో అకస్మాత్తుగా విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ ప్రత్యేక తనిఖీలను అనంతపూర్ అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించగా, 4వ టౌన్ సీఐ జగదీష్, ఎస్ఐ ప్రసాద్, ఈగిల్ సెల్ సబ్ ఇన్‌స్పెక్టర్ హనుమంతు, ప్రత్యేక పార్టీ పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. మత్తు పదార్థాలను పసిగట్టడంలో నైపుణ్యం కలిగిన నార్కోటిక్ స్నిఫర్ డాగ్‌ను డాగ్ హ్యాండ్లర్‌తో కలిసి రంగంలోకి దించారు. టీ కేఫ్‌లు, పాన్ షాప్‌లతో పాటు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన పోలీసులు, గంజాయి, ఇతర డ్రగ్స్ అక్రమ విక్రయం లేదా వినియోగం జరుగుతుందా అనే అంశాలపై సీరియస్‌గా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా ప్రజలకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలు, డ్రగ్స్ వినియోగంపై వర్తించే చట్టాలు, విధించే కఠిన శిక్షలపై పోలీసులు అవగాహన కల్పించారు. గంజాయి ,డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 లేదా అత్యవసర సేవల నెంబర్ 112కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ప్రజా శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా, డ్రగ్స్ విక్రయించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి

**- రోడ్డు భద్రత వారోత్సవాల్లో ఎంవీఐ విశ్వనాథ్ రెడ్డి**

రాయదుర్గం, మేజర్ న్యూస్: బీవాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించి, ప్రమాదాల నివారణకు తమవంతు సహకరించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ౘజాతీయ రహదారి, రోడ్డు భద్రత c వారోత్సవాల్లో భాగంగా ఆయన స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు అంబులెన్స్ మరియు ఆటో డ్రైవర్లకు మంగళవారం ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహన రిజిస్ట్రేషన్, పిట్నెస్ సర్టిఫికెట్ వంటి డాక్యుమెంట్లు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. వాహనాల కండిషన్ ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలన్నారు. అలాగే అతివేగం వల్ల కలిగే ప్రమాదాలు, నష్టాల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎక్సైజ్ స్టేషన్‌లో డిప్యూటీ కమిషనర్ తనిఖీ


చెన్నై కొత్తపల్లి, మేజర్ న్యూస్ :రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అక్రమ మద్యం రవాణా, నాటు సారాయి తయారీపై ఉక్కుపాదం మోపాలని అనంతపురం జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆదేశించారు.



మంగళవారం చెన్నై కొత్తపల్లి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరిండెంట్ శ్రీరామ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు మరియు సిబ్బందికి వారు పలు కీలక సూచనలు చేశారు. సంక్రాంతి పండుగ వేళ కర్ణాటక సరిహద్దు ప్రాంతాల నుండి మద్యం అక్రమంగా రాష్ట్రంలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. నాటు సారాయి తయారీ మరియు విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచి, అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలి. మద్యం షాపుల యందు విక్రయాలు తప్పనిసరిగా ః సురక్ష యాప్ః ద్వారానే జరగాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎక్సైజ్ సంబంధిత కేసుల్లో ఉన్న పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. పండుగ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఫరూక్ అజాం, సబ్ ఇన్స్పెక్టర్ వి. శివప్రసాద్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## టింబక్టు కలెక్టివ్ సంస్థ చెలిమి కార్యక్రమంలో వేప చెక్క, వేప నూనె పంపిణీ

రొద్దం, మేజర్ న్యూస్ : మండలంలోని కోగిర గ్రామంలో చెలిమి కార్యక్రమంలో భాగంగా సేంద్రియ వ్యవసాయ చేసేందుకు రొద్దశీ మండలంలోని 1 చెరుకూరు, 2 దొడగట్ట, 3 పెద్ద కోడి పల్లి, 4 కొగిర, 5



కంబాలపల్లి, 6 రాచూరు, 7 బీదనపల్లి, 8 శ్యాపురం మొత్తం 160మంది రైతులకు వేపచెక్క ఒక్కొక్క రైతుకు 80 కేజీల చొప్పున 13టన్నులు వేప చెక్క ఒక టన్ను వేప నూనె, టింబెట్ కలెక్టివ్ సంస్థ చెలిమి కార్యక్రమం ద్వారా రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో ముఖ్యంగా రసాయన ఎరువులు పురుగుమందులు వాడటం వలన ప్రకృతి విపరీతంగా నష్టపోతోందని భూమి సారం తగ్గి పంట దిగుబడులు కూడా పూర్తిగా తగ్గిపోయినాయి అదేవిధంగా పురుగులు తెగుళ్ల పంటలకు ఆశించి రైతుకు పెట్టిన పెట్టుబడి గిట్టగా నష్టపోతున్నారని సంస్థ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య మరియు ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు కోఆర్డినేటర్ చెలిమి రవి, కల్పవల్లి సీఈఓ చిరంజీవి, గ్రామసిరి సొసైటీ సీఈవో తిరుమల దేవి, చిగురు కోఆర్డినేటర్ రామన్న ఆర్గానిక్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రామాంజన్ రెడ్డి, కార్యకర్తలు గంగాధర్, ముత్యాలయ్య, సునమ్మ, శెట్టిపల్లెప్ప 8 గ్రామాల ప్రజలు సీఆర్పీలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## మునిసిపల్ పాఠశాలను సందర్శించిన డీఈవో ప్రసాద్ బాబు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

అనంతపురం నగరంలోని శ్రీకృష్ణ దేవరాయ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలను మంగళ వారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా విద్యార్థుల వర్క్ బుక్స్, జి ఎఫ్ ఎల్ ఎన్ మెటీరియల్, ఎఫ్ ఏ 3 అసెస్మెంట్ బుక్స్ ను పరిశీలించడంతో పాటు తెలుగు, ఇంగ్లీష్ పాఠ్యాభ్యాసం పై విద్యార్థులను చదివించి పరిశీలించారు. అలాగే విద్యార్థుల హ్యాండ్‌రైటింగ్ చాలా మెరుగ్గా ఉందని అభినందిస్తూ, ఇంకా మెరుగుపరచుకోవాల్సిన అంశాలపై సూచనలు చేశారు.



ప్రత్యేకంగా 75 రోజుల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి జి ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యాలను 100 శాతం సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల్లో డ్రాప్‌అవుట్లు లేకుండా, తల్లిదండ్రులతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. అదేవిధంగా ఉపాధ్యాయుల హాజరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే పాఠశాలలో అందజేస్తున్న మధ్యాహ్న భోజనానికి నాణ్యతా ప్రమాణాలు తప్పకుండా పాటించాల్సిందిగా ఉపాధ్యాయులు, వంట సిబ్బందికి సూచనలు చేశారు.

## రైతుల ఆస్తి భద్రత కోసమే రాజముద్ర కలిగిన పాసు పుస్తకాలు పంపిణీ

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మన ఆస్తి.. మనహక్కు కల్పించే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం గ్రామాల్లో రీ సర్వే చేయించి ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కుసు మవారిపల్లి గ్రామంలో రాజముద్ర కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను మంగళవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా 68 మంది రైతులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రైతుల భూముల భద్రత కోస మే ప్రభుత్వ రాజ ముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాల ను అందిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించిన ఘన త సీఎం చంద్రబాబు కు దక్కుతుందని తెలిపారు. ఒకవేళ పొరపాటున జగన్ మళ్ళీ అధికారంలోకి వచ్చి ఉండుంటే మన ఆస్తులన్నీ తాకట్టేలో ఉండేవని పేర్కొన్నారు.వైసీపీ తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ తో రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి రాగానే ఈ చట్టాన్ని రద్దు చేస్తూ రెండో సంతకం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో పుట్టపర్తిని నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమ స్థాయిలో తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కొత్త చెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, కూటమి పార్టీల నాయకులు, మండల టీడీపీ కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, సహకార సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, మండల చెరువు సంఘం అధ్యక్షుడు బొడ్డు జయన్న , మార్కెట్ యార్డ్ పాలక వర్గ సభ్యులు నిజాం, కంచి సురేష్, బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, జనసేన నాయకులు మేకల ఈశ్వర్, టీడీపీ నాయకులు పొగాకు షఫి,అల్లా బకాష్, పొగాకు జాకీర్,రఘురామి రెడ్డి,జయరామిరెడ్డి, ఎద్దుల నరసిం హారెడ్డి, గంగి రెడ్డి,ఎస్టీ సెల్ నాయకుడు శ్రీనివాస్ నాయక్,కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన కదిరి సెయింట్ థామస్ విద్యార్థులు



**కదిరి, మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో ఈ 4న నెల నిర్వహించిన నేషనల్ కరాటే ఓపెన్ ఛాంపి యన్‌షిప్ ఉ కటా విభాగం పోటీలలో కదిరి సెయింట్ థమస్ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ఘన విజయం సాధించారు. కరాటే మాస్టర్ షేక్షవలి, జగదీష్ ఆధ్వర్యంలో పాల్గొన్న సెయింట్ థమస్ స్కూల్ విద్యార్థులు దింబుశ్రీ, వర్షిత, యశ్వంత్, రాజేష్ ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో సెయింట్ థమస్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మజా, షబ్బీర్, సాంబ, కోమల, సుదర్శన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ షేక్షవలి, వ్యాయామ ఉపాధ్యాయులు జగదీష్, విద్యార్థులను అభినందిస్తూ, ఈ విజయానికి సహకరించిన ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటింటా సర్వేను వేగవంతం చేయండి

### డిప్యూటీ ఎంపీడీవో



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామ సచివాల యాల సిబ్బంది ఇంటింట సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా వేగవంతంగా నిర్వహించాలని డిప్యూటీ ఎంపీడీవో హజావలి మంగళవా రం పలు సచివాలయాలు ఆకస్మికంగా తనిఖీ చేసి వంకర కుంట సచివాలయం లో సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాన్ని బాధ్యతగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆయన సూచించారు కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రబీ పంట నమోదు తప్పనిసరి.. ఏవో భారతి



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బాలస ముద్రం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఏవో భారతి పాల్గొ ని రైతులకు కీలక సూచనలు చేశారు. రబి సీజన్‌లో రైతులు సాగు చేసిన ప్రతి పంటను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వేరు శనగ పంటను పరిశీలించిన ఏవో భారతి, పంటలో కనిపించే ఆకుముడుత, పెనుబంక, తామర పురుగుల నివారణకు క్లోరోపీ రేఫోస్ 4 మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. అదేవిధంగా రైతులు కృత్రిమ ఎరువుల వాడకాన్ని తగ్గించి, సహజ ఎరువులు, పేడ ఎరువు, పచ్చిరొట్ట ఎరువుల వినియోగం పెంచాలని తెలిపారు. ఇలా చేయ డం ద్వారా పంట దిగుబడి పెరగడంతో పాటు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని, సహజ ఎరువులతో పండించిన పంటలకు మార్కెట్లో ఎక్కువ డిమాండ్ ఉందని పేర్కొన్నారు. కాబట్టి రైతులందరూ ఈ విధానాలను తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాళ్యం నాగభూషణం, ఎంపీఈఓ కృష్ణవేణితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** శ్రీ షిరిడి సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో మర్రికొమ్మదీన్ని రాగులమ్మ గుడి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ రాగులమ్మ గుడి వద్ద సొసైటీ ఆధ్వర్యంలో మండప నిర్మాణం కొరకు 30 చదరాలు మౌల్డింగ్ కార్యక్రమం చేశారు. తన తండ్రి దానం రెడ్డి పెద్దిరెడ్డి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ జ్ఞానానంద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలిపారు తండ్రి నేర్పిన సద్గు ణాలతో పదిమందికి సేవ చేయాలనే దృక్పథంతో ముమ్మందు సేవా కార్యక్రమాలు మండలం లో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శిరిడి సాయి సేవా సంస్థ ప్రెసిడెంట్ రవళి, వైస్ ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి, ట్రెజరర్ తరుణ్ కుమార్ రెడ్డి, సెక్రటరీ మోహన్ రెడ్డి, సభ్యులు, కుటుంబ సభ్యులు తిమ్మారెడ్డి, ప్రకాష్, తరుణ్, మోహన్, వినోద్ లు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో చెట్లు విక్రయించుటకు బహిరంగ వేలం పాట

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలం లోని ఆశ్రమ గిరిజన బాలురు విద్యాలయంలో ఉన్న వృక్షలను పాఠశాల గదుల నిర్మాణం, విస్తరణలో భాగంగా వీటిని తొలగించుటకు జిల్లా అటవీ శాఖ అధికారులు అనుమతి తో ఈ నెల 9వ తేదీన అనగా గురువారం స్థానిక ఆశ్రమ బాలల గురుకుల పాఠశాలలో బహిరంగ వేలం పాట నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ ప్రకటనలో తెలిపారు. చెట్లు కొనుగోలు వారు బహిరంగ వేలం పాటల పాల్గొని వివిధ రకాల చెట్లు కోసం వేలంపాట ద్వారా పాట పాడుకోవచ్చు అన్నారు. హెచ్చు పాట పాడిన పాట దానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 8341159976 సంప్రదించాలన్నారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీవో సువర్ణ

**అమడగూరు, మేజర్ న్యూస్:** పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ మంగళవారం మండలకేంద్రం లోని తాసిల్దార్ కార్యా లయంను సందర్శించారు. తాసిల్దార్ రామనాథరెడ్డిని భూమి సమస్యలపైన రీ సర్వే పాస్ బుక్కుల పైన విచారణ చేసి



రిసర్వే పెండింగ్ ఉన్న గ్రామాలు తెలుసుకొని త్వరగా మిగతా గ్రామాలు కూడా ఈ సర్వే పూర్తి కావాలని రైతులకు భూమి అనేది తరతరాలగా చెప్పుకునే ఆస్తిని భూమి సమస్యలు వెంటనే పరిష్కారం చేసే మార్గంగా వీఆర్వోలు అందరినీ కలుపుకొని ఈ సర్వే కంప్లీట్ చేయాలని ఆర్డీవో సువర్ణ తెలియజేశారు. అదే విధంగా రాష్ట్ర అర్బన్ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ కాలే నాయక్ ఆర్డిఓ సువర్ణకి భూమి సమస్యల పైన తుమ్మల పంచాయతీలో సైన్ సిటీ పేరుతో కొంత మంది పెత్తందారులు భూమిని కొనుగోలు చేశారని కానీ సైన్స్ సిటీ రద్దయింది భూమి పైన చెక్కులు ఇచ్చినారు కొంత మందికి చెక్కులు ఇవ్వలేదు. వారి పట్టా దారు పాస్ పుస్తకాలను తాసిల్దార్ ఆఫీస్ రైతులు దగ్గర నుంచి తీసుకొని వారికి ఇంతవరకు భూమి పాసు పుస్తకాలు, భూమి పరిహారం చెల్లిం చలేదు. నిరుపేద రైతులకు అన్యాయం జరిగిందని రైతులకు వెంటనే భూమికి పాస్ పుస్తకాలు ఇవ్వాలని ఆర్టీవోను కోరారు. అదేవిధంగా 22 ఎస్సీ గ్రామాలకు స్మశాన వాటికలు కేటాయిం చాలని స్మశానమంటే ఒక దేవాలయం అని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ కాళి నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామ్నాథ్ రెడ్డి ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నంజప్ప పాల్గొన్నారు.

## చెత్త నిల్వ కేంద్రాన్ని పరిశీలించిన డిఎల్ డిఓ



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని చెత్త నిలువ కేంద్రాన్ని మంగళవారం డిఎల్ డిఓ వెంకటరత్నం ఆక స్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా చెత్త నిల్వ కేంద్రాలలో పరిసర ప్రాంతాల్లోని చెత్తను సేకరించి చెత్త నుండి సంపద సృష్టించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనం తరం గాండ్లపెంట సచివాలయం తనిఖీ చేసి అధికారుల పనితీరు, హాజరు ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓలు సునీతమ్మ, పద్మనా భరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## నడింపల్లి పంచాయతీలో సమీక్ష సమావేశం




**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్ర బీసీ సంక్షమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు సోమందేపల్లి మండలం నడింపల్లి పంచాయతీ లో టీడీపీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామంలోని సమస్యలు, పరిష్కా రం గురించి నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, మండల కన్వీనర్ ఈ వెంకటేష్, ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు భాను, కీర్తి స్వామి, సిద్ద లింగప్ప, సంజీవరెడ్డి, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, నడింపల్లి, పోలేపల్లి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం అవస్థలు పడుతున్న గ్రామస్తులు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కదిరినాయనిపాలెం గ్రామంలో పంచాయతీ బోరు నుండి తాగునీరు సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పది రోజుల క్రితం మోటారు కాలి పోయినా పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకొన్న పాపానపోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు,వందలాది పశువులు దాహార్తిని తీర్చుకోవడానికి వ్యవసాయ బోర్ల నుండి బిందెలతో నీరు తెచ్చుకుంటున్నామని,అధికారులు స్పందించి మోటారుకు మరమ్మత్తులు చేయించి దాహార్తిని తీర్చాలని ప్రజలు కోరుకున్నారు.

## గుడిబండ తహసిల్దార్ కార్యాలయంలో ఆధార్ కార్డ్ సెంటర్ మార్పు సద్వినియోగం : హనుమంతరాయప్ప



**గుడిబండమేజర్ న్యూస్ :** గుడిబండ మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆధార్ కార్డ్ సెంటర్ నిర్వహిస్తున్న హనుమంతరాయప్ప ఆధార్ కార్డులో ఉమ్మడి అనంతపురం జిల్లా పేరు ను శ్రీ సత్య సాయి జిల్లా గా మార్పు జిల్లాల మార్పు పేరు ఇంటి పేరు మార్పు మొబైల్ నెంబర్ మార్పు బయోమెట్రిక్ సమస్యల పైన ఉన్న గుడిబండ తహసిల్దార్ కార్యాలయంలో ఆధార్ కార్డ్ సెంటర్ని సంప్రదించి సమస్యలను హనుమంతరావు సంప్రదించండి సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగా తెలిపారు.

## నల్లమాడ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ ఎస్పీ

**నల్లమాడ, మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం నల్లమాడ పోలీస్ స్టేషన్ ను జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురానా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ నందు ఉన్న రికార్డులు పరిశీలించడం తోపాటు మండలంలో జరుగుతున్న నేర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా రికార్డులను పరిశీలించి ఇన్వెస్టిగేషన్లో ఉన్న క్రైమ్ రికార్డ్స్ అన్ని పరిశీలించి సిబ్బంది గురించి అడిగి తెలుసుకొన్నారు. మండలంలో ఎటువంటి క్రైమ్స్ జరుగుతాయి దాని నివారణకు ఏ ఏ చర్యలు తీసుకున్నారని సిబ్బందిని అడిగి వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఐ, ఎస్ఐ, సిబ్బంది ఉన్నారు.

# పేద ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం

**- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.**

మడకశిర, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరమని తెదేపా జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. స్థానిక పట్టణంలో ఉన్న క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 81మంది లబ్ధిదారులకు 21 లక్షల 9 వేల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా మారిందన్నారు. ప్రజలు ఆరోగ్య సమస్యల పట్ల ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్న బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న వారందరికీ సకాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులు మంజూరు కావడం జరుగుతుందన్నారు, గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు పెద్ద ఎత్తున మడకశిర నియోజకవర్గానికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు. , వైసిపి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధి ని వైసిపి నాయకులు నిర్వీర్యం చేసి పేద ప్రజలను ఆదుకోకుండా ధనార్జనే ధ్యేయంగా పనిచేశారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఆసుపత్రి చికిత్స చేయించుకొని అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న వారందరికీ చెక్కులు పంపిణీ చేశామన్నారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ, ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్న మాకు



సీఎంఆర్ఎఫ్ ద్వారా మమ్మల్ని ఆర్థికంగా ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, యువ నాయకులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు అదేవిధంగా తెదేపా జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు, సింగల్ విండో అధ్యక్షులు, అన్ని మండల కన్వీనర్లు, చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ఫీజులు వసూల్ చేయడంలో తగ్గేదేలే..!




**నిబంధనలు పాటించడంలో మేమింతే.. మారము**
**కనీస సౌకర్యాలు లేకున్నా ఫీజులు మాత్రం తగ్గించం**
**బోర్డు నుంచి నిబంధనలు లేవు ఎంతైనా వసూలు చేస్తాం**
**ఇది గుంతకల్లు పట్టణంలోనే ఒక కళాశాల యాజమాన్యం మాట తీరు**

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :కళాశాల ఏర్పాటు చేయాలంటే బోర్డు పెట్టిన నిబంధనలు తప్పకుండా పాటించాలి. విద్యార్థులకు బోధనతో పాటు ముఖ్యంగా రక్షణ కల్పించాలి. అంతేకాకుండా విద్యార్థులకు ఆడుకోవడానికి క్రీడా ప్రాంగణం ఉండాలి. ఇవే కాకుండా మరెన్నో సదుపాయాలు ఉండాలి కానీ అలాంటివి ఏవి లేకున్నా కూడా కళాశాలను కొనసాగిస్తున్నారు. ఇవే కాదు ఫీజుల విషయంలో కూడా మేమింతే మారము అంటూ గట్టిగా చెబుతున్నారు.

**ప్రమాదమని తెలిసినా పట్టించుకోరా ? :**

గుంతకల్ పట్టణంలోనే బస్టాండుకు సమీపంలో ఉన్నటువంటి పెట్రోల్ బంక్ ఎదురుగా ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాల ఉంది. అదే పేరుతో బస్టాండుకు




అనుకొని వేరే కోడ్ గల కళాశాల ఉంది. దీనిని కొందరు వ్యక్తులు కలిసి నిర్వహిస్తున్నారు. ఈ రెండు కళాశాలల్లో దాదాపు 1150 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే ఇంతమంది విద్యార్థులు ఉన్న కళాశాలలో అనేక సౌకర్యాలు, విద్యార్థులకు రక్షణ కల్పించాల్సిన యాజమాన్యం వాటిని పూర్తిగా మరిచింది. కేవలం విద్యార్థులను చదువు పేరుతో దోచుకోవడానికి అలవాటు పడటంతో బోర్డు నిబంధనలకు విరుద్ధంగా ఒక్కొక్కరితో రూ.35 వేల నుంచి రూ. 40 వేల వరకు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని ఎంతోమంది అంటుంటారు అలాంటిది ఆ కళాశాలలో క్రీడల ప్రసక్తే లేదు క్రీడా ప్రాంగణం అసలే లేదు. బస్టాండ్ పక్కనే కళాశాల ఉండటంతో విద్యార్థులు లోపలికి వెళ్లేటప్పుడు బయటకు వచ్చేటప్పుడు నానా అవస్థలు పడుతున్నారు.




**ర్యాంకు వచ్చిందని దోచుడే దోచుడు :**

ఆ కళాశాలలో చదువుకున్న అమ్మాయికి గత సంవత్సర ఇంటర్ ఫలితాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. దాంతో ఇదే అదునుగా భావించిన కళాశాల యాజమాన్యం ఆ ఫస్ట్ ర్యాంకును ప్లెక్సీల రూపంలో ప్రచారం చేసుకుంటూ ఫీజులను ఇష్టానుసారం వసూలు చేస్తున్నట్లు అనేక ఆరోపణలు వస్తున్నాయి. దీంతోపాటుగా ప్రత్యేకంగా పరీక్ష ఫీజులు, ప్రాక్టికల్స్ ఫీజులు కూడా వసూలు చేస్తున్నారు.
ఈ కళాశాలలో జరుగుతున్న అవినీతి తతంగంపై ఆర్ఐఓ ను వివరణ కోరగా కొద్దిరోజుల కిందట వచ్చిన కథనానికి వివరణ ఇవ్వాలని కళాశాల యాజమాన్యం కు తెలిపామని. వారు ఇచ్చిన సమాచారం బట్టి త్వరలో చర్యలు తీసుకుంటామని అన్నారు.

# 'పేద ఖైదీలకు సహాయం' పథకం అమలు చేయాలి

**కలెక్టర్ శ్యాంప్రసాద్**



పుట్టపర్తి. మేజర్ న్యూస్:పేద ఖైదీలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా జైల్లోనే ఉండిపోకుండా న్యాయం అందించాలనే లక్ష్యంతో 'పేద ఖైదీలకు సహాయం' పథకం అమలును ప్రభావవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ (ఖూూూ) కార్యదర్శి రాజశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తో కలిసి జిల్లా స్థాయి సాధికార కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ కార్యదర్శి రాజశేఖర్ కలెక్టర్ మాట్లాడుతూ డిఎల్ఎస్ఏ సిఫారసుల మేరకు నివేదిక అందిన తేదీ నుంచి ఐదు రోజులలోపు జామీనుకు సంబంధించిన నిధుల విడుదలకు జిల్లా స్థాయి సాధికార కమిటీ ఆదేశాలు జారీ చేయాలన్నారు. ప్రతి నెల మొదటి మరియు మూడవ సోమవారం ఆ రోజులు సెలవు అయితే తదుపరి పని దినంలో సాధికార కమిటీ సమావేశమై, డిఎల్ఎస్ఏ సిఫారసు చేసిన కేసులను పరిశీలించాలన్నారు. పరిశీలన అనంతరం విచారణలో ఉన్న పేద ఖైదీకి 'పేద ఖైదీలకు సహాయం' పథకం కింద ఆర్థిక సహాయం అవసరమని కమిటీ సిఫారసు చేస్తే, ఒక్కో ఖైదీకి గరిష్ఠంగా రూ.50వేల వరకు అవసరమైన మొత్తాన్ని కమిటీ నిర్ణయం తీసుకున్న తేదీ నుంచి ఐదు రోజులలోపు ఫిక్స్డ్ డిపాజిట్ లేదా ఇతర తగిన విధానంలో న్యాయస్థానానికి అందుబాటులో ఉంచేలా ఆదేశించవచ్చని తెలిపారు. జరిమానా మొత్తాన్ని చెల్లించలేక దోషిగా తేలిన వ్యక్తి జైలు నుంచి విడుదల కాకపోతే, సంబంధిత జైలు సూపరింటెండెంట్ ఏడు రోజుల లోపు డిఎల్ఎస్ఏ కార్యదర్శికి సమాచారం ఇవ్వాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఖైదీ ఆర్థిక స్థితిగతులను జైలు సందర్శక న్యాయవాది, పారా లీగల్ వాలంటీర్, జిల్లా ప్రొబేషన్ అధికారి సహకారంతో ఏడు రోజుల లోపు పరిశీలించాలన్నారు. మార్గదర్శకాలు నిబంధనల మేరకు ఖైదీ విడుదల కోసం కోర్టులో జమ చేయాల్సిన జరిమానా మొత్తంగా రూ.25వేల వరకు సాధికార కమిటీ మంజూరు చేయవచ్చని, ఆ మొత్తానికి మించిన ప్రతిపాదనలకు పర్యవేక్షణ కమిటీ ఆమోదం అవసర మన్నారు.ఇటువంటి అర్హత గల కేసులను గుర్తిం చేందుకు జిల్లాలోని అన్ని జైళ్ల డిప్యూటీ సూపరింటెండెంట్లకు తగిన ఆదేశాలు జారీ చేయాలని, పేద ఖైదీలకు సహాయం' పథకం అమలును జిల్లాలో మరింత ప్రభావవంతంగా అమలు చేసేం దుకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# పాల ఉత్పత్తి పెంపే లక్ష్యంగా సమగ్ర కార్యాచరణ రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: – శ్రీ సత్యసాయి జిల్లాలో పశు సంపద వృద్ధితో గ్రామీణ ఆర్థిక వృద్ధి సాధ్యం అవుతుందని, ఈ మేరకు శ్రీ జిల్లాలో పశుసంపద రంగాన్ని మరింత బలోపేతం చేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను గణనీయంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో పశుసంవర్ధక శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 13 మొబైల్ వెటర్నరీ యూనిట్లు 1962 కాల్ సెంటర్ ద్వారా 24ఇ7 సేవలు అందిస్తున్నాయన్నారు. జిల్లాలో పాల ఉత్పత్తి కొన్ని జిల్లాలతో పోలిస్తే తక్కువగా ఉన్నందున దీనికి కారణాలు విశ్లేషించి పాల దిగుబడి పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పశుసంపద రంగం ద్వారా జిల్లా జీడీపీ వృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్న ఆయన, మండల స్థాయిలో పశు పోషణ ఆధారిత కార్యక్రమాల ద్వారా లక్ష్య జీడీపీ వృద్ధి సాధించేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు.రాష్ట్రంలోనే అత్యధిక మటన్ ఉత్పత్తి చేసే జిల్లాగా శ్రీ సత్య సాయి జిల్లా నిలిచిందని, ఈ స్థానాన్ని మరింత బలోపేతం చేసేందుకు మెరుగైన జాతి అభివృద్ధి, వ్యాధి నియంత్రణ, మార్కెట్ అనుసంధానం పెంచాలని కలెక్టర్ తెలిపారు. సెక్స్ సార్టెడ్ సీమెన్ కార్యక్రమం, ఫర్టిలిటీ క్యాంపుల అమలును పర్యవేక్షంచి లక్ష్యంగా ఉన్న 15,000 డోసుల పంపిణీని సకాలంలో పూర్తిచేయాలన్నారు. షీప్ మరియు గోట్ రంగంలో రూ.600 కోట్ల విలువైన జంతు ఇండక్షన్ లక్ష్యాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలోనే సాధించాలని, నెలవారీ లక్ష్యాలతో పట్టిక సమర్పించాలని డీఆర్డీఏ శాఖను ఆదేశించారు. బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ యూనిట్లు, నాటుకోడి పెంపకం అభివృద్ధిపై అధ్యయనం చేసి, సుగుణ చైన్‌తో అనుసంధానం సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న వివిధ అంశాలను, పథకాలపై కులంకషంగా చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు.

# కాంగ్రెస్, వైసిపి పార్టీలను వీడి తెదేపాలో చేరికలు

**- పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మణురుపంచాయతీ మణురు తాండగ్రామానికి చెందిన వైసిపి ,కాంగ్రెస్ నాయకులు కృష్ణ నాయక్ ,కుమార్ నాయక్ ,వెంకటా నాయక్ ,నాగరాజు నాయక్, శీనా నాయక్ , వైస్ సర్పంచ్ వెంకటేష్, జనార్ధన్ నాయక్ తో పాటు150 కుటుంబాలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో కి చేరారు. స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం పార్టీలో చేరిన నాయకులకు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, గ్రామంలో నాయకులందరూ కలిసికట్టుగా గ్రామ అభివృద్ధి కోసం పనిచేయాలని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ, వైసిపి పార్టీ పుట్టినప్పటినుంచి ఎంతో సేవ చేసిన వైసీపీ పార్టీలో మా గ్రామాన్ని గుర్తించలేకపోయారని వైసీపీ పార్టీకి కంచుకోటగా ఉన్న మా తండాను గత వైసిపి ప్రభుత్వం లో గాలికి వదిలేసి ఒక అభివృద్ధి కార్యక్రమాలు కూడా మా గ్రామంలో చేయలేకపోయారన్నారు. , వైసిపి ప్రభుత్వ హాయంలో మాజీ ఎమ్మెల్యే దగ్గరకు మా పంచాయతీ నుంచి రైతులు వెళ్లి మన ఊరు చెరువుకు కృష్ణ జలాలు వచ్చే విధంగా కృషి చేయాలని అడిగితే వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెరువులకు సాగు నీరు నింపితే మీరు పండించిన ధాన్యాల్లో రైతుకు ఐదు బస్తాలు మా ఇంటి దగ్గరికి తీసుకోస్తారా అని వ్యవసాయ రైతులను అడగడం జరిగిందన్నారు. కష్టపడి పార్టీ గెలుపు కోసం మేము కృషి చేస్తే మమ్ములను నానా రకాలుగా వేధించి హింసించడం జరిగిందని వాపోయారు , జరిగిన విషయాలను వైసీపీఅధినాయకత్వానికి తెలియజేస్తే వారు కూడా మమ్ములను పట్టించుకోకుండా వదిలివేశారన్నారు., 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షమ పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయని గ్రహించి మా గ్రామానికి కూటమి ప్రభుత్వంలో 10 లక్షల సిసి రోడ్డు ప్రపోజల్ పంపించారన్నారు. అదేవిధంగా్న గ్రామంలో దీర్ఘకాలికంగా నెలకొన్న తాగునీటి సమస్యను కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా పైపులైను ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి తాగునీరు అందించారన్నారు. విద్యుత్ సమస్య తీర్చి వీధిదీపాలను ఏర్పాటు చేశారన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం వంటి అనేకమైన సంక్షమ పథకాలు మా గ్రామానికి కల్పించడంతో మేమంతా కలిసికట్టుగా మా గ్రామ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మనారాయణ, మండల కన్వీనర్ నాగరాజు, ప్రధాన కార్యదర్శి మారుతి రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ లక్ష్మపతి, పంచాయతీ అధ్యక్షుడు లక్ష్మనారాయణ, శ్రీనాథ్, కుమార్, శంకర్ నాయక్ ,రవి నాయక్, భీమ్లా నాయక్, రాజా నాయక్ ,మోతి రామ్ నాయక్ నాయకులు పాల్గొన్నారు.

## భావిభారత పౌరులను గంజాయి మహమ్మారి నుండి కాపాడుకుందాం- యుటిఎఫ్



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: గంజాయి మహమ్మారి నుండి మత్తు పదార్థాలకు బానిస కాకుండా యువతకు అవగాహన కల్పించే విధంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను మంగళవారంమండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో, మండల పరిషత్ కార్యాలయములో సబ్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్ , డిప్యూటీ ఎం.పీ.డీ.వో సదాశివ , యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి కి అలవాటు పడితే జీవితము నాశనం అవుతుందని అలా చేసుకోవద్దని హెచ్చరించారు. విద్యార్థులు సమస్యలను అధిగమించలేకపోవడం, ఒత్తిడిని జయించలేకపోవడం, ఆన్లైన్ గేమ్స్, సోషల్ మీడియా, వ్యసనాల ప్రభావం వల్ల కొందరు విద్యార్థులు గంజాయి కలవాటు పడుతున్నారని, ఈ గంజాయి ఇప్పుడు పలుచోట్ల చ్యాట్ల రూపంలో కూడా లభిస్తున్నాయని,వాటివల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురై వారి జీవితాన్ని నాశనం చేసుకుంటూ,చెడు మార్గాల వైపు మల్లుతున్నారని అది మానుకోవాలన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమాజ శ్రేయోభిలాషులు గంజాయితో కూడిన చ్యాట్లు తదితర వాటిని అమ్మేవారిని గుర్తించి పోలీసువారి దృష్టికి తేవాలని కోరారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు అలవాటుకు బానిసైన వాళ్ళని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప,రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య,ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్,నాయకులు నాగేంద్ర,సీతారామరెడ్డి, హేని మార్క్స్ హరి నారాయణ, శివప్రసాద్,బాబా ఫక్రుద్దీన్, మల్లికార్జున, మగ్రిస్వామి, రాము తదితరులు పాల్గొన్నారు .

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసరెడ్డి**



తాడిమర్రి, మండల న్యూస్:- రైతుల సంక్షమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర బీజేపీ నాయకుడు సంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తాడిమర్రి మండలశిలో చిలకొండయ్యపల్లి గ్రామంలో మంగళవారం తహసిల్దార్ చెలిమి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టాదార్ పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో జరిగిన భూ రీసర్వే లోపాల వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. వాటిని సరిదిద్దేందుకు సమయం పడుతున్నప్పటికీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. పట్టాదార్ పాస్‌పుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి ఫోటో ముద్రించడం వల్ల ప్రజల్లో, రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైందని ఆయన అన్నారు. తాతల కాలం నాటి ఆస్తులైన భూములపై ప్రజాప్రతినిధుల చిత్రపటాలను ముద్రించడం అవివేకమని వ్యాఖ్యానించారు. భూములు రైతులవేనని, వాటిపై రాజకీయ గుర్తింపులు తగవని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం భూ రీసర్వేను పూర్తిస్థాయిలో నిర్వహించి, హెచ్చుతగ్గులను సర్దుబాటు చేసి, ప్రభుత్వ రాజముద్రలతో పట్టాదార్ పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తోందని తెలిపారు. రైతులందరూ తమ వివరాలను సక్రమంగా పరిశీలించి పాస్‌పుస్తకాలను స్వీకరించాలని సూచించారు. ఏవైనా తప్పులు లేదా సమస్యలు ఉంటే తహసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించి సరిదిద్దుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కూచి రాము, బీజేపీ మండల అధ్యక్షుడు , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంకా నాగార్జున, దేవర రామ్మోహన్ మాజీ కన్వీనర్ రాజశేఖర్, సాయి ప్రసాద్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్, బీజేపీ మండల మద్దినేని రమణ తో పాటు పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

### కుంటిమద్ది పాఠశాల

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**-ఎంఈఓ, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జై చంద్రారెడ్డి..**



**రామగిరి మేజర్ న్యూస్:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా మరింతగా రాణించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పరికరాలను ప్రతి పాఠశాలలకు అందజేయడం జరుగుతుంది. మంగళవారం రామగిరి మండలం కుంటిమద్ది స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో గల పాఠశాలలకు మండల విద్యాశాఖ అధికారి శ్రీ ఎస్.వెంకటేశ్వర ప్రకాష్, కుంటిమద్ది స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ శ్రీ అనంత పద్మనాభం, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జై చంద్రారెడ్డి క్రీడా పరికరాలను అందజేశారు. ఆయా పరిధిలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన క్రీడా పరికరాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకట ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో కూడా మరింతగా రాణించాలని ఉద్దేశంతో ఈ క్రీడా పరికరాలను పాఠశాలలకు అందజేయడం హర్షనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ లోని ప్రధానోపాధ్యాయులు, కుంటిమద్ది ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఉత్కంఠ భరితంగా ఎస్కేయూ

## అంతర్ డిగ్రీ కళాశాలల క్రికెట్ టోర్నమెంట్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :యస్కే డిగ్రీ,పిజి కళాశాల ఆధ్వర్యంలో ఎస్కేయూ ఇంటర్ కాలేజ్ క్రికెట్ టోర్నమెంట్ లో ఆర్డీటీ మైదానంలో ఉత్కంఠ భరితంగా సాగుతోంది. మంగళవారం రెండవ ఎస్ కేయు , వివేకానంద డిగ్రీ కళాశాల మధ్య జరిగిన పోరులో ఎస్కేయూ జట్టు అత్యుత్తమ ఆటతీరుతో వివేకానంద డిగ్రీ కళాశాల జట్టును ఓడించి యాభై ఒకటి పరుగుల తేడాతో విజేతగా నిలిచింది.ఇందులో జె.వెంకటేష్ 33 బంతులకు గాను 41 పరుగులు సాధించారు. యం.గోపి నాయక్ 26 బంతులకు గాను 49 పరుగులు సాధించారు. అలాగే మధ్యాహ్నం జరిగిన స్వామి వివేకానంద డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గం మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉరవకొండ మధ్య జరిగిన పోరులో స్వామి వివేకానంద డిగ్రీ కళాశాల జట్టు అత్యుత్తమ ఆటతీరుతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉరవకొండ ఓడించి ఏడు వికెట్ల గెలుపొందింది. ఇందులో ఆర్.రఘు 29 బంతులకు గాను 39 పరుగులు సాధించారు.అలాగే క్రాంతి 22 బంతులకు గాను 35 పరుగులు సాధించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నం, శ్రీ సాయి డిగ్రీ కళాశాల ధర్మవరం మధ్య జరిగిన పోరులో శ్రీ సాయి డిగ్రీ కళాశాల ధర్మవరం జట్టు అత్యుత్తమ ఆటతీరుతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నం జట్టును ఓడించి తొమ్మిది వికెట్ల తేడాతో విజేతగా నిలిచింది.ఇందులో గోవా 17 బంతులకు గాను 37 పరుగులు సాధించారు.వెంకటేష్ 25 బంతులకు గాను 25 పరుగులు సాధించారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డు ఎస్కేయూ డా.బి.జెస్సీ, ఫిజికల్ డైరెక్టర్లు యం.శ్రీనివాసులు నాయక్,యం. రామ్మోహన్,బి. ఆనంద్, శ్రీరామ్,జయరాం,నరసింహాచారి క్రీడాకారులు పాల్గొన్నారు.

### రైతులకు, రైతు కూలీలకు

## వికసిత్ గ్యారెంటీ చట్టంఎంతో ఉపయోగకరం..

**- బిజెపి నేత, సింగిల్ విండో డైరెక్టర్ ఎస్.చంద్రశేఖర్.**



మడకశిర, మేజర్ న్యూస్:కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వికసిత్ గ్యారెంటీ గ్రామీణ ఉపాధి చట్టం ద్వారా గ్రామీణ ప్రాంత రైతులకు, రైతు కూలీలకు ఎంతో మేలు చేకూర్చే విధంగా ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, సింగల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా చట్టం ద్వారా గ్రామీణ కూలీలకు కల్పించే గ్రామీణ ఉపాధి వంద రోజులు పని 125 రోజులను పెంచడం జరిగిందన్నారు. అదేవిధంగా పనులు చేసిన తర్వాత 15 రోజులకే వేతనాలు చెల్లించే విధంగా చట్టబద్ధమైన నిబంధనలను కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం ద్వారా కూలీలకు ఆర్థిక బద్ధత కేంద్ర ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా రైతు కూలీలకు 125 రోజులు ఉపాధి కల్పించడం జరిగిందని, దీనిపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రైతులు, రైతు కూలీల తరపున ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ కి కేంద్ర వ్యవసాయ శాఖ మాత్యులు శివరాజ్ సింగ్ చౌహాన్ కు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మంచి చట్టంపై ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రతిపక్షలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయన్నారు. వారి మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని, ప్రజలలో ఆదరణ లేని ప్రతిపక్షలు ఏదో ఒక అంశాన్ని వక్రీకరించి ప్రజలను అమాయకులను చేసుకొని వాడుకుంటున్నారని విమర్శించారు. ఈ కొత్త చట్టంపై గ్రామాల్లోనూ గ్రామ సభల ద్వారా కమిటీలను ఏర్పాటు చేసుకుని ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మనీ ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

# ఉపాధి హామి పనులలో నాణ్యతను పెంచండి..పీడీ

**అవినీతి,అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు**



శింగనమల,మేజర్ న్యూస్ : ఉపాధి హామీ పనులలో నాణ్యతను పెంచాలని డ్వామా పీడీ సలీంభాషా తెలియజేశారు. ఉపాధి హామి పనులలో అవినీతి,అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. శింగనమల మండలంలో 2024-2025 జరిగిన ఉపాధి హామి పనులు రూ.14.65 లక్షలు పనులకు సంబంధించి గత నెల నుంచి సామాజిక బృందం చేసిన తనిఖీలపై మంగళవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమానికి పిడి సలీంభాషా, అడిషనల్ పీడీ సుదాకర్ రెడ్డి,జిల్లా ఉపాధి హామి విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు హాజయ్యారు. మండలంలో 2004-2025 ఏడాదిలో రూ.14.65 లక్షలు 1055 పనులు జరగగా వీటి లో సీసీ రోడ్లు, గోకుల్ షెడ్లకు సంబంధింత పనులు రూ. 3.50 లక్షలు చేసిన పనులు సామాజిక తనిఖీలో చేసిన పనులకు రూ.86 లక్షలు వ్యత్యాస్యం పనులు ఉన్నట్లు సామాజిక తనిఖీలో బయటపడింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కర్.ఎస్ఆర్పి నీలకంఠేశ్వర, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షమ డైరెక్టర్ యం.ఆదినారాయణ, ఏపీఓలు భాగ్యలక్ష్మ శ్రీదేవి, ఈసీ దామోదర్, డిఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్, పీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# డిపో సమస్యలు పరిష్కరించకపోవడం వల్ల ఎర్ర బ్యాడ్జీలతో నిరసన

**- నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : జోనల్ కమిటీ పిలుపుమేరకు ఈనెల ఆరవ తేదీ నుండి ధర్మవరం డిపోలో గేట్ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిపో సమస్యలు పరిష్కరించకపోవడం వలన ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రీజినల్ నాయకులు ప్రభాకర్ అధ్యక్షత నిర్వహించగా, శ్రీ సత్య సాయి రీజనల్ చైర్మన్ ముత్యాలప్ప మాట్లాడుతూ జోన్ నందు అన్ని గ్యారేజీలలో అసిస్టెంట్ మెకానిక్, డిప్యూటీ మెకానిక్, ఆర్టిజోన్స్ లీడింగ్ హ్యాండ్ పదోన్నతులను తక్షణమే కొనసాగించాలని, అన్ని కేటగిరీలలో ఖాళీలను, తదుపరి పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అధికారుల వద్ద ఉన్న అప్పీల్స్ అన్నీ కూడా ఏకకాలంలో సానుకూలంగా పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అన్ని డిపోలలో మహిళా సిబ్బందికి విశ్రాంతి రూములు, సరైన వసతులు జీవో నెంబర్ 70 ప్రకారం చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ నాయకులు నాగప్ప, మోహన్, దుర్గాప్రసాద్, డిపో అధ్యక్ష, కార్యదర్శులు గోపాలప్ప, మధుసూదన్, డిపో చైర్మన్ హనుమాన్, గ్యారేజ్ అధ్యక్ష, కార్యదర్శులు హరికృష్ణ, ప్రసాద్ డిపో నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో సంకష్ట చతుర్దశి





కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని చెరువు కట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు మంగళవారం సంకష్ట చతుర్దశి సందర్భంగా దేవాలయంలో నిలుచుని కుడివైపు తొండమున్న విఘ్నేశ్వర స్వామికి పంచామృత అభిషేకం వివిధ పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి వివిధ పూజలు నిర్వహించి సుధాకర్ స్వామి భరత్ స్వామి పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాముల తిమ్మప్ప, చిక్కన్న, నాగప్ప, ప్రకాష్, సోమశేఖర్ రెడ్డి, మల్లికార్జున, సుధాకర్, అయ్యప్ప మాల వేసిన స్వాములు, శివమాల వేసిన స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను,బండారు లీలావతిలను సత్కరించిన దండు శ్రీనివాసులు





శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి లకు శింగనమల నియోజకవర్గ మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు గజమాలతో సత్కరించి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యం. ఆదినారాయణ,టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి అనిల్ కుమార్ యాదవ్, టిడీపి సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, టీయన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరశురామ్,శింగనమల చెరువు ఆయకట్టు చైర్మన్ సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి బండి పరశురామ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బెస్త నారాయణ స్వామి,దళిత సంఘాల నాయకులు చిన్నఅంజనేయులు, చలమయ్య యాదవ్ , చంద్రాయుడు,మల్లికార్జున, రంగస్వామి, తండా శ్రీనివాసులు,తెలుగు యువత అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్ ,యూనిట్ ఇంచార్జ్ దండు ప్రకాష్,శశిధర్ నాయుడు,నారాయణ స్వామి, శివపురం ఎర్రిస్వామి,ఐటీడీపి ముని, డీలర్ మసూద్ వలి, నవీన్,సుధాకర్,గురుగుంట్ల శివ,కల్లుమడి మల్లేష్, సునీల్, రాజు, దండు రాందాస్,వెంకటనారాయణ, రాజప్ప, శివయ్య, పత్రా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ మండల కన్వీనర్‌భార్యను పరామర్శించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



కంబదూరు, మేజర్ న్యూస్ : వైసీపీ మండల కన్వీనర్ భార్య గొల్ల శారద అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య మంగళవారం ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గొల్ల శారద ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తలారి రంగయ్య తెలుసుకున్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ తలారి రంగయ్యతో పాటు కంబదూరు ఎంపీపీ భీమేష్, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. వారు కూడా శారద కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

# అంబేద్కర్ విగ్రహానికి అడ్డుగా కరెంటు స్తంభాలు పాతిన కాంట్రాక్టర్లు

**అంబేద్కర్ వాదుల తీవ్ర వ్యతిరేకత**



కంబదూరు, మేజర్ న్యూస్ : మండలంలోని గూళ్యం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి అడ్డుగా కరెంటు స్తంభాలు పాతిన కరెంటు సిబ్బంది అంబేద్కర్ వాదులు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పాతిన స్తంభాలను తక్షణమే తొలగించాలని తొలగించకపోతే ఈ విషయంపై పెద్ద ఎత్తున ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపడతామని అంబేద్కర్ వాదులు తెలియజేస్తున్నారు. ఇలా చేయడం రాజ్యాంగ నిర్మాతను అగౌరవ పరచడం అవుతుందని అంబేద్కర్ ఆశయాలను అంబేద్కర్ భావాజాలాలు మీద నడిచే ఈ దేశం లో అంబేద్కర్ ని ఇలా అగౌరవపరిచే పనులు చేస్తే ఎలాంటి శక్తులు ఎదుర్కొనే సామర్థ్యం ఉందని అంబేద్కర్ ప్రజా సంఘాలు తెలియజేస్తున్నాయి. ఈ విషయంపై కళ్యాణదుర్గం ఏఈ మరియు కంబదూరు ఏఈడీఈలు స్పందించి ఈ విషయానికి పరిష్కారం చూపించాలి. లేదంటే ఇదే విషయంపై కంబదూరు తహాసిల్దార్ కార్యాలయం దగ్గర ఆర్డీవో కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతామని తెలియజేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి - ఎంపీడీవో



కనేకల్, మేజర్ న్యూస్ : అధికారులందరు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఎంపీడీవో విజయసింహారెడ్డి సూచించారు. కణేకల్ మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు వడ్రయ్యా అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యులకు గౌరవ వేతనం చాల నెలల నుండి చెల్లించలేదని అడిగారు. కార్యాలయం నందు డిసెంబర్ 2025 వరకు ఆన్ లైన్లో బిల్లు పెట్టీ ఉన్నామని ఎంపిడిఓ సభ్యులకు తెలియజేశారు. అలాగే వివిధ శాఖల అధికారులతో వారి శాఖ పరమైన నివేదికలపై చర్చించారు.

# తోటి ఉద్యోగులు. ప్రజల సమస్యల పరిష్కారంలో సంఘాలు ముందుండాలి

**- ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కేలండర్ల విడుదలలో ఆర్డీవో మహేష్**



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: ఉద్యోగుల సమగ్రాభివృద్ధికి ఒకవైపు పని చేస్తూ వైపు ప్రజల సమస్యల పరిష్కారంలో ఉద్యోగ సంఘాలు ముందుండాలని ధర్మవరం ఆర్డీవో మహేష్ పేర్కొంటారు. మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం సత్య సాయి జిల్లా ఏపీ ప్రభుత్వం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాలెండర్లను ఆర్డిఓ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వి బి భాస్కర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బెస్త రవి, మురళి జిల్లా జాయింట్ సెక్రటరీలు తిరుపాల్, భాస్కర్ రెడ్డి రవి ధర్మవరం తాలూకా అధ్యక్షులు సాయి ప్రకాష్ తాలూకా సెక్రటరీ ఓబులేష్ ట్రెజరర్ వరప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ శ్యామల. లతమ్మ మల్లేశ్వరమ్మ జాయింట్ సెక్రటరీ నాగమణి, మల్లేష్ మరియు సికేపల్లి ప్రెసిడెంట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నిర్వాకం వల్లనే సబ్ డివిజన్ సమస్యలు

**-ఈనెలలోనే పేరూరు ప్రాజెక్టు పనులు ప్రారంభించబోతున్నాం**
**-భూములిచ్చిన రైతులకు త్వరలోనే పరిహారం**
**-రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రకటన**
**-గంగులకుంటలో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ**
**-పేరూరు ప్రాజెక్టు గురించి మాట్లాడేందుకు మీకు సిగ్గుండాలని చురకలు**



రాప్తాడు మేజర్ న్యూస్:రాప్తాడు నియోజకవర్గ ప్రజలు, రైతుల చిరకాల స్వప్నమైన పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ఈ నెలలోనే ప్రారంభిస్తున్నట్టు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. మంగళవారం మండలంలోని గంగులకుంటలో ఆమె పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకుముందు గంగులకుంట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.13.05లక్షల సర్వశిక్ష అభియాన్ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదిని ఎంఈఓ, మండల అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాజీ అంగన్వాడీ టీచర్ సరోజమ్మ 50మంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో అస్తవ్యస్తం చేశారన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, హద్దు రాళ్లపై తన బొమ్మలు వేసుకునేందుకు చూపిన శ్రద్ధ.. భూ సమస్యల పరిష్కారంపై చూడలేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ నిషేధిత భూముల జాబితా (22-ఎ)లో నుండి ఐదు కేటగిరీల భూములను తొలగించి రైతులకు కూటమి ప్రభుత్వం మేలు చేస్తోందన్నారు. వారసత్వ ఆస్తులను రూ.100కే రిజిస్ట్రేషన్ చేయించి రైతులకు మేలు చేస్తోందన్నారు. గతంలో రీ సర్వే చేసిన సమయంలో సబ్ డివిజన్లు సరిగా చేయకపోవడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జాయింట్ ఎల్.పి.ఎంల విషయంలో రైతులు పరస్పర అంగీకారానికి రావాలన్నారు. విషయాన్ని కోర్టు వరకు తీసుకెళ్లి ఇబ్బందులు పడద్దన్నారు. మరోవైపు పేరూరు ప్రాజెక్టు విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు వారి కర పత్రిక(సాక్షి) చేస్తున్న విమర్శలపై ఎమ్మెల్యే సునీత తీవ్రంగా స్పందించారు. పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా ద్వారా నీరు అందించే పనులకు 2018లో ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. అదే ఏడాది పనులు ప్రారంభించామని.. రైతుల నుంచి భూసేకరణ చేశామన్నారు. కొంత వరకు రైతులకు పరహారం కూడా ఇచ్చామన్నారు. అయితే ఆతర్వాత 6నెలలకే వైసీపీ ప్రభుత్వం వచ్చిందన్నారు. గత ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు విషయంలో కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. ఇక్కడున్న తోపు తామేదో చేస్తామని.. జగన్ రెడ్డితో మళ్లీ భూమి పూజ కూడా చేయించారన్నారు. ఉన్న రిజర్వాయర్లను క్యాన్సిల్ చేసి మరో రెండు రిజర్వాయర్లు తీసుకొచ్చారన్నారు. పోనీ అవైనా చేశారా అంటే కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. అలాంటి వారు తమ పత్రిక ద్వారా ఇప్పుడు మా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో మీరు చేసిన ఆర్థిక విధ్వంసం కారణంగా రాష్ట్రంలో ప్రాజెక్టుల పనులు కొంత ఆలస్యమవుతున్నాయని.. ఇప్పుడిప్పుడే రాష్ట్రం మళ్లీ గాడిలో పడిందన్నారు. అందుకే ఇదే నెలలోనే పేరూరు ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామన్నారు. అదే విధంగా భూములిచ్చిన రైతులకు పరిహారం కూడా త్వరలో ఇస్తున్నట్టు ఎమ్మెల్యే పరిటాల సునీత చెప్పారు. రాప్తాడు మండల కేంద్రంలో అన్న క్యాంటీన్ దాదాపు పూర్తయిందని.. వచ్చే సంక్రాంతికి దీనిని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు రైతులు పాల్గొన్నారు

# కాలవ.. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు

**- మీడియా సమావేశంలో మెట్టు ఆరోపణలు**



రాయదుర్గం, మేజర్ న్యూస్:రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు రెడ్ బుక్ రాజ్యంగాన్ని అమలు పరిచి, ప్రతిపక్ష పార్టీ నాయకులపై దాడులు, దౌర్జన్యాలకు ఉసిగొల్పుతున్నాడని వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆరోపించారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అందుకు బొమ్మనహాళ్ ఎంపీపీ ఎన్నికలే నిదర్శనమన్నారు. బీ పారం, అనెక్జర్ ఫారం ఇవ్వడానికి వెళ్లిన మాపై అల్లరి మూకలతో దాడి చేయించి, ఆటవిక రాజ్యాన్ని తలపింపజేశారని మండిపడ్డారు. మొత్తం 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 9 మంది వైఎస్సార్సీపీ వైపు గట్టిగా నిలబడినా ప్రజస్వామ్యాన్ని అపహాస్యం చేయడంతో పాటు మా ఎంపీటీసీలను భయభ్రాంతులకు గురిచేసి, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎంపీపీ స్థానం దక్కించుకున్నారన్నారు. ఎవరు ఎన్ని చేసినా నైతిక విజయం మాత్రం వైఎస్సార్సీపీదే అన్నారు. చిన్నపాటి ఎంపీపీ పదవి అంటూనే రాయదుర్గం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గొడవలకు కాలవ ఆజ్యం పోశారని ధ్వజమెత్తారు. బీసీ కులాలంటూనే బోయ, కురుబలపై దాడులు చేయించడం ఎంతవరకు సమంజసమన్నారు. అంతే కాకుండా రెడ్డి, ఎస్సీ కులాల పేర్లు ప్రస్తావించి ఎంతటి వారైనా అణచివేస్తాం అని చెప్పడం దేనికి సంకేతమన్నారు. ఎన్నిక రోజు కూడా దేవగిరి క్రాస్ లో మా వాహనాలపై రాళ్లు వేయించారన్నారు. అదే రోజున ఓ ట్రాక్టర్ డ్రైవర్ టేప్ రికార్డర్లో జగన్ మోహన్ రెడ్డి పాటను పెట్టుకుని వెళుతుండగా బొమ్మనహాళ్ మండలం ఎల్బీ నగర్ లో దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. వీటన్నిటిని ప్రజలు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, రూరల్ కన్వీనర్ రామాంజినేయులు, కణేకల్లు మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి, రామిరెడ్డి, మురళీ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రగిరి రాధా యాదవ్ జన్మదిన వేడుకలు



అనంతపురం, మేజర్ న్యూస్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు చంద్రగిరి రాధా యాదవ్ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో తనకంటూ ప్రత్యేక క్యాడర్ ఏర్పాటు చేసుకున్న ఆమె జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల కాలంలో ఆమె చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు పలువురిని ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నాయి. భవిష్యత్తులో ఆమె మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువయ్యేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.



# సూర్య కథనానికి స్పందించిన తహశీల్దార్




లేపాక్షి మేజర్ న్యూస్ మండల పరిధిలో గల మైదుగోళం గ్రామంలో పాఠశాలకు ఎదురుగా వాహనాల నిలబెడుతుంటారు ఈ విషయమై మంగళవారం నాడు సూర్య మేజర్ న్యూస్ పత్రికలో (పొంచి ఉన్న పెను ప్రమాదమని) వార్త ప్రచురితమైంది స్పందించిన తహసిల్దార్ సౌజన్య లక్ష్మ వెంటనే పాఠశాలకు ముందు నిలిచి ఉన్న ఐచర్ వాహన యజమానిని పిలిపించి పాఠశాల ముందు ఇలా వాహనం నిలబెట్ట రాదంటూ హెచ్చరించారు ఈ విషయమై తహసిల్దార్ వెంటనే స్పందించడంతో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్ ప్రమీల , వీఆర్వో , సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సేవ చేయడమే మా లక్ష్యం...




చిలమత్తూరు మేజర్ న్యూస్చిలమత్తూరు మండలం కొడికొండ చెక్పోస్ట్ సమీపంలో నిర్వహిస్తున్న వైన్ షాపును మూసివేయాలని వైయస్సార్ సిపి నాయకులు దీపిక వేణు రెడ్డి మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అక్కడికి హుటా హుటన పోలీసులు చేరుకోవడంతో వైయస్సార్సీపి శ్రేణులు భారీగా పాల్గొన్నారు. మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవ చేయడమే మా లక్ష్యమని. ప్రజలకు అన్నివిధాలుగా అందుబాటులో ఉంటామని హెచ్చరించారు. కొడికొండ చెక్ పోస్ట్ లో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వైన్ షాపును వెంటనే మూసివేయాలని లేకపోతే ధర్నాలు మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. పోలీసులు వారికి సర్ది చెప్పిన వినకపోవడంతో వారందరిని చిలమత్తూరు పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు. కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటింటి చెత్త సేకరణ ప్రతిరోజు పక్కాగా చేపట్టాలి

– డిపిఓ నాగరాజు నాయుడు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రతిరోజు ఇంటింటి చేత సేకరణ పక్కాగా చేపట్టాలని డిపిఓ నాగరాజు నాయుడు ఆదేశించారు. మంగళవారం ఆయన అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న ఇంటి ఇంటి చెత్త సేకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ చెత్త సేకరణలో.. ప్రతి రోజు చెత్త ను తడి చెత్త ..పొడి చెత్త వేరు చేసి వాహనాలల్లో సంపద తయారీ కేంద్రాలకు తరలించి.. వర్మీ తయారు చేయాలని క్లాప్ మిత్రాలకు సూచనలు ఇచ్చారు. ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ పన్నులు , అన్ని పన్నులను ఒక నెల లోపు వంద శాతం పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్, పంచాయతీ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య క్యాలెండర్ ని ఆవిష్కరించిన సీఐ, ఎస్ఐ



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో దినపత్రిక సూర్య 2026 నూతన క్యాలెండర్లను శింగనమల సీఐ కౌలుట్లయ్య,ఎస్ఐ విజయ్ కుమార్ సూర్య రిపోర్టర్ రాము యాదవ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ నిత్య నూతనంగా ప్రతిరోజు నూతన ఓరవడితో ముందుకు సాగుతూ బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతిగా నిలుస్తూ ప్రజల పక్షన,రైతుల పక్షన నిలబడుతూ సమస్యలపై నిత్యం పోరాడుతున్న నేటి దినపత్రిక సూర్య 2026 నూతన క్యాలెండర్లను ఆవిష్కరించడం ఎంతో సంతోషకరమని తెలియజేశారు.సూర్య తెలుగు దినపత్రిక మరింత అభివృద్ధి చెంది ప్రజల పక్షన నిలబడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలచాలని కోరుకుంటున్నామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది,టిడిపి సీనియర్ నాయకులు ఉల్లికల్లు రంగారెడ్డి,దండు విజయ్, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి గ్రామ కమిటీల సమావేశం

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని గొడ్డువెలగల,తుమ్మలబైలు, టీ.పెద్ద తాండ గ్రామ పంచాయితీల నందు గ్రామ,బూతు కమిటీల సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని మంగళవారం మండ ల కన్వీనర్ గొడ్డు వెలగల ప్రసాద్, స్థానిక నాయకుల ఆధ్వ ర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ, బూతు కమిటీ సభ్యులతో గ్రామంలో జరగవలసినటువంటి అభివృద్ధి కార్యక్ర మాలపై చర్చించడం, ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షమ పథకాలను ప్రజల్లోనికి తీస్తుళ్లే విధంగా కార్యాచరణ రూపక ల్పన, హంద్రీనీవా కాలువ ద్వారా ప్రతి చెరువుకు నీరు, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి తీర్మానించడం జరిగి నదని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. అనంతరం నూతన మండల కన్వీనర్ గా ఎన్నికైన మండల కన్వీనర్ గొడ్డువెలగల ప్రసాద్ను ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు రామాంజనేయులు రెడ్డి, నరసింహులు (చిన్నోడు), తెలుగు దేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపండి



**కదిరి, మేజర్ న్యూస్ :** గత 56 రోజులుగా కడప రీజియన్ నందు ఉద్యోగుల సమస్యల పరిష్కారం నకై రీలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ, కడప జిల్లా ప్రజా రవాణా అధికారి మొండి వైఖరి అవలంభిస్తూ సమస్యలు పరిష్కరించ లేదు. ఇందుకు సంఘీభావంగా మంగళవారం కదిరి డిపో నందు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు డిపో అధ్యక్షుడు జి.రామకృష్ణ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కడప జిల్లా సమస్య లపై వెంటనే పరిష్కారం చూపించకపోతే..ఉద్యమం తీవ్రతరం చేస్తామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వి.రమణ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో డిపో సెక్రటరీ బైరిశెట్టి, ఓబులేసు, లక్ష్మ నారాయణ, సలీంబేగ్, అశ్వర్థ నారాయణ, నరసింహులు, శ్రీనివాసులు, నారాయణ రెడ్డి, గంగన్న పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన నగర కమీషనర్ బాలస్వామి..





**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థ కమీషనర్ బాలస్వామి రోజువారి పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా ఎస్ ఎస్ బి ఎన్ కాలేజ్ ప్రధాన రహదారిలో జరుగుతున్న రోడ్ల పరిశుభ్రత పనులను పరిశీలించారు. అనంతరం ఆజాద్ నగర్ లో జరుగుతున్న డోర్ టు డోర్ చెత్త సేకరణ పనులను పర్యవేక్షంచారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ, చెత్తకుప్పలను తొలగించే పనులు సజావుగా జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని అక్కడున్న ప్రజలతో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. అదేవిధంగా రెండవ సర్కిల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్, 58వ సచివాలయం శానిటేషన్ సెక్రటరీ లకు తమ పరిధిలోని అన్ని ఏరియాలలో మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం అన్నా క్యాంటీన్, బళ్లారి రోడ్ ను సందర్శించి అల్పాహారం నాణ్యత, పరిసరాల పరిశుభ్రత లను పరిశీలించడం జరిగినది మరియు అల్పాహారం చేయడానికి వచ్చిన ప్రజల నుండి అల్పాహార రుచి, నాణ్యత వగైరా వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# త్రిపుర గవర్నర్ చేతిలో భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తక రచయితకు బహుభాషా సేవా పురస్కారం



**హిందూపురం మేజర్ న్యూస్ :** గుంటూరు ఆంధ్రమేవ జయతే తెలుగు వైభవ సభలో, త్రిపురా రాష్ట్ర గవర్నర్ డాక్టర్ ఇంద్ర సేనా రెడ్డి చేతుల మీదుగా కల్లూరు మొహమ్మద్ ఉమర్ ఫారూఖ్ ఖాన్కు ఃభారతీయ ముస్లిం లెజెండ్స్ః పుస్తక రచనపై బహుభాషా సేవా పురస్కారం అందుకొన్నారు.ఆంధ్ర సారస్వత పరిషత్, గుంటూరు ఆంధ్రమేవ జయతే తెలుగు వైభవ సభలో ముఖ్య అతిథిగా త్రిపుర గవర్నర్ డా. ఎన్. ఇంద్రసేనారెడ్డి, సభాధ్యక్షుడు డా. కేశిరాజు (గజల్) శ్రీనివాస్, అధ్యక్షులు కల్లూరు మొహమ్మద్ ఉమర్ ఫారూఖ్ ఖాన్ కు పురస్కారం ప్రదానం చేశారు. భారత దేశ నిర్మాణంలో ముస్లిం దేశభక్తుల పాత్రను వివరించిన ఃభారతీయ ముస్లిం లెజెండ్స్ః పుస్తక రచనతో పాటు, తెలుగు భాషా సేవకు నిరంతరం కృషి చేస్తున్న సామాజిక సేవకుడు, కవి, రచయిత ఉమర్ ఫారూఖ్ ఖాన్కు ఈ గౌరవం లభించింది.50 దేశాల తెలుగు ప్రతినిధులు, తెలుగు భాషా ప్రేమికుల సమక్షంలో గవర్నర్ ఈ పురస్కారాన్ని అందజేశారు. పుస్తకాన్ని పరిశీలించిన డా. ఇంద్రసేనారెడ్డి అభినందించారు.కార్యక్రమంలో ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ పార్లమెంటు సభ్యుడుసి.హెచ్. ద్వారకా తిరుమలరావు, ఛైర్మన్, ఏపీ రోడ్డు రవాణా సంస్థకొలకలూరి ఇనాక్, పూర్వ ఉపకులపతి, పద్మశ్రీ గ్రహీతరాళ్ళపల్లి సుందరరావు, అధ్యక్షుడు, రాష్ట్రీయ తెలుగు సంఘండా. మేడసాని మోహన్, మహా సహస్రావధాని, తిరుమల తిరుపతి దేవస్థానండా. ఎల్లూరి శివారెడ్డి, అధ్యక్షుడు, తెలంగాణ సారస్వత పరిషత్డా. ఏ. రాధాకృష్ణరాజు, అధ్యక్షుడు, తెలుగు విజ్ఞాన సమితి, ఏపీ.టి. రామరాజు, సంచాలకుడు, సేవ్ టెంపుల్స్ భారత్, కర్ణాటకవై.డి. రామారావు, ఛైర్మన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఏపీబి.ఆర్. నాయుడు, అధ్యక్షుడు, తిరుమల తిరుపతి దేవస్థానంకొమ్మారెడ్డి పట్టాభిరామయ్య, అధ్యక్షుడు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్తేజస్విని పొడపాటి, ఛైర్మన్, సాంస్కృతిక మండలి, ఏపీదండమూడి సుమతి రామమోహనరావు, పద్మశ్రీ గ్రహీతడా. మాడుగల నాగఫణిశర్మ, పద్మశ్రీ గ్రహీత, పూర్వ అధ్యక్షుడు, అధికార భాషా సంఘం, ఏపీపి. నరహరి, ఐఏఎస్, ముఖ్య కార్యదర్శి, మధ్యప్రదేశ్ఎ. తమీమ్ అన్సారియా, ఐఏఎస్, గుంటూరు జిల్లా కలెక్టర్సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఐపిఎస్, ఇన్స్పెక్టర్ జనరల్, గుంటూరుడా. తోటకూర ప్రసాద్, పూర్వ అధ్యక్షుడు, తానా యుఎస్పులి శ్రీనివాస్, ఐఏఎస్, కమిషనర్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్డా. జి.వి. పూర్ణచందు, ప్రధాన కార్యదర్శి, కృష్ణాజిల్లా రచయితల సంఘంబాలకృష్ణ, ఇన్కమ్ టాక్స్ కమిషనర్, హైదరాబాద్ మొదలైన గణ్యులు.ఈ పురస్కారం రావటానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన ఉమర్ ఫారూఖ్ ఖాన్ను అందరూ అభినందించారు.

## అలరించిన నాట్య నాటక ప్రదర్శన

### పురాతన కళలకు పునర్జీవం



**తనకల్లు, మేజర్ న్యూస్ :**మండల కేంద్రంలోని స్థానిక తారక రామా నగర్ వేదికగా మంగళవారం నిర్వహించిన నాటక ప్రదర్శన ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషాఉసంస్కృతి శాఖ వారి సహకారం తో అనంత మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీహరి చంద్ర ఉచిత నాటక ప్రదర్శన కళాప్రియులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో శ్రీ కదిరి నరసింహ నాట్య కళాకారులు తమ అద్భుతమైన నటనతో పురాతన కథలకు జీవం పోశారు. శ్రీహరి చంద్రుడి త్యాగం, ధర్మనిష్ఠ, సత్యవ్రతం వంటి విలువలను నాట్య రూపంలో హృద్యంగా ఆవిష్కరించడంతో ప్రేక్షకులు మైమరిచి పోయారు. కథనాయకుల సంభాషణలు, హావభావాలు, సంగీతం, నాట్య కదలికలు ప్రేక్షకులను కట్టిపడేశాయి.ఈ సందర్భంగా అనంత మహిళా మండలి అధ్యక్షురాలు తోట సరోజమ్మ మాట్లాడుతూ.. పురాతనఇతిహాసాలు, నాట్యకళలు అంతరించిపోకుండా ప్రజల మధ్య నిలిచేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహకారంతో ఇటువంటి నాటక ప్రదర్శనలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి లభించిన ఆదరణ ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. నాటక ప్రదర్శనను వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కళాకారులను ఉత్సాహపరిచారని తెలిపారు. ప్రదర్శన ముగిసిన అనంతరం ప్రేక్షకులు కళాకారుల ప్రతిభను ప్రశంసిస్తూ స్వచ్ఛందంగా బహుమతులు అందజేయడం విశేషంగా నిలిచిందన్నారు.ఇలాంటి సంప్రదాయ నాట్య కళలు, నాటకాలు తిరిగి ప్రజల్లో ఆదరణ పొందాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత గట్టి దృష్టి సారించి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని తోట సరోజమ్మ కోరారు. భవిష్యత్తులో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆమె తెలిపారు.ఈ నాట్య నాటక ప్రదర్శన గ్రామీణ ప్రాంతాల్లో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని పలువురు కళాప్రియులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రైతుల భూమి రక్షణ కోసమే ప్రభుత్వం రీ సర్వే



## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని చినగానపల్లి పంచాయతీలోని రామనా థపురంలో రీ సర్వేలో భాగంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ఆర్డిఓ సువర్ణ తో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు.ఆస్తి విష యాల్లో కొన్ని కుటుంబాల మధ్య బంధాలు తగ్గిపోయి కుటుంబానికి పూర్తిగా దూరమైపోతున్నాయని ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటినీ పూర్తిగా అరికట్టే బాధ్యత రెవెన్యూ అధికారులకు మాత్రమే ఉందన్నారు. రాష్ట్రం లోని రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని గుర్తుచేశారు. ఇలాంటి తరుణంలో పుట్టపర్తి నియోజకవర్గంలో ఎక్కడా రెవెన్యూ సమస్యలు లేకుండా చేయాలని అందుకు రెవిన్యూ అధికారులు ఎంతో చిత్తశుద్ధితో పారదర్శకంగా రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతును రాజు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఎవరి ఆస్తి వారికే హక్కు కల్పించే విధంగా ప్రభుత్వం పూర్తి భద్రత కల్పిస్తూ ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాసు పుస్తకం రైతులకు అందిస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు సంబంధించిన ఆస్తులు వారికే చెందే విధంగా ప్రభుత్వం నూతన పాస్ పుస్త కాల్లో ఎలాంటి ఫోటోలు లేకుండా ప్రభుత్వ రాజముద్ర తో వీటిని మంజూరు చేస్తోందని పేర్కొన్నారు.. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఆర్డీవో సువర్ణ చేతుల మీదుగా నూతన పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రామ్నాథ్ రెడ్డి, ఎంపిడిఓ మునేప్ప, మండల వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి,ఆమడగూరు మండల టీడీపీ కన్వీనర్ గోపాల్ రెడ్డి,రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్ , రైతు సంఘం జిల్లా నాయకులు మాజీ జెడ్పీటిస శ్రీనివాస్ రెడ్డి,టిడిపి యువ నాయకులు శ్యాంబాబు,కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నంజప్ప, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రామం జులు నాయుడు, టిడిపి నాయకులు రాజారెడ్డి, గోవిందు నాయుడు, కుమార్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, వెంకటరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు సర్వేర్ సురేంద్ర, రెడ్డప్ప, శంకర్ నాయుడు, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తిరు పాల్,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మీ భూమి.. మీ హక్కు..

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండలం పరిధిలోని రెడ్డిపల్లి గ్రామపంచాయతీ నందు మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ దాసరి సునీత. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు ఈరోజు హామీ నిలబెట్టుకునేందుకు గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను సరిచేస్తూ మీ భూమి మీ హక్కు అనే కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే రెవిన్యూ అధికారులను పంపి ఈ సర్వే చేయించి భూ కబ్జాదారుల నుంచి విముక్తి పరుస్తూ రైతుల పట్టాదారు పాసుబుక్కుల పైన రాజముద్ర ముద్రించి పాసుపుస్తకం లోనే భూమి యొక్క స్కెచ్ ను కూడా ముద్రించడం జరిగింది ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, జిల్లా తెలుగుదేశం ఉపాధ్యక్షులు బండి ఆదినారాయణ,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శైలజ డిప్యూటీ ఎమ్మార్వో గోపీనాథ్ ఆర్ ఐ ప్రశాంత్ తెలుగుదేశం నాయకులు రవీంద్ర, ఓబులపతి బుల్లె నారాయణస్వామి, వీఆర్వో శ్రీనివాస రెడ్డి స్థానిక నాయకులు రామకృష్ణ,నరసింహా రెడ్డి రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటు



కనగానపల్లి మేజర్ న్యూస్ : కనగానపల్లి కి చెందిన బుల్లె వరుణ్ కుమార్ గత కొన్ని రోజుల క్రితం విద్యుత్ షాక్ తో మృతి చెందాడు వరుణ్ కుమార్ మృతి చెంది 41 రోజుల పూర్తి చేసుకున్న సందర్భంగా వారి కుటుంబంలో సంతాప కార్యక్రమం ఏర్పాటు చేసుకొని వారి కుటుంబ సభ్యుడైన బుల్లె భాస్కర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు భోజన వసతి కల్పించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కుటుంబ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు .

## నియోజకవర్గ రైతులకు ముఖ్య విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రైతు సోదరులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు. హెచ్ ఎల్ సి ద్వారా ఈ నెల 15వ తేదీ వరకు సాగునీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల విజ్ఞప్తి మేరకు బుక్కరాయసముద్రం, గార్లదిన్నె, నార్పల మండలాలకు రెండు తడులకు సరిపడా నీటిని ఈ నెల 15 వరకు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం పుట్లూరు ప్రాంతంలోని చెరువులకు నీటిని విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత హెచ్ ఎల్ సి అధికారులతో విస్తృతంగా చర్చించి, పరిస్థితులను సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయానికి వచ్చామని ఆమె స్పష్టం చేశారు. బుక్కరాయసముద్రం, గార్లదిన్నె, నార్పల మండలాల రైతులు సహకార భావంతో ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ మండలాల్లో పంటలు ఇప్పటికే కోతకు వచ్చే దశలో ఉన్నాయని, అయితే పుట్లూరు ప్రాంతంలో మాత్రం కనీస తాగునీటి అవసరానికే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ఈ నేపథ్యంలో మానవతా దృక్పథంతో పుట్లూరు ప్రజలకు తాగునీరు అందించడం అత్యవసరమైందని స్పష్టం చేశారు. రైతులందరూ పరస్పర అవగాహనతో, ఐక్యతతో వ్యవహరించి ఈ నిర్ణయానికి సహకరించాలని కోరారు. ఇది ఏ ప్రాంతానికి అన్యాయం చేయాలనే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయం కాదని, ప్రజల మౌలిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని అధికారులతో సంప్రదించి తీసుకున్న సమతుల్య నిర్ణయం అని తెలిపారు.

# 8న అనంతపురం మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం..

**ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రత్యేకంగా ఆహ్వానించిన**

**చైర్మన్ బల్లా పల్లవి వైస్ చైర్మన్ అర్షదుల్లా**

**ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి భారీ ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నెల 8న జరగనున్న ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యేను నూతన కమిటీ సభ్యులు కలిశారు. చైర్మన్ బల్లా పల్లవి, వైస్ చైర్మన్ అర్షదుల్లాతో పాటు, మార్కెట్ ఉన్నతాధికారి రాఘవేంద్ర, ఇతర కమిటీ సభ్యులు ఆయన్ని ప్రత్యేకంగా ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానించారు. ముందస్తుగా నూతన కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం మార్కెట్ యార్డును రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. రైతులకు మార్కెట్ యార్డులో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వారికి సూచించారు.

# ప్రజలకు సమాచారం లేకుండా గ్రామసభలు !

**- ప్రజలు లేకపోతే ప్రభుత్వ పథకాలపై అవగాహన ఎవరికి కల్పిస్తారు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వ్యవసాయ కూలీలకు మెరుగైన జీవనోపాధి, వలసల నివారణ కోసం గతంలో ఉన్న ఉపాధి హామీ పథకం స్థానంలో.. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నూతనంగా వికసిత్ భారత్ – వి బి జి రామ్ జి పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకంపై గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు, ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించేందుకు కోసం ఈనెల 5న జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. అయితే ఈ గ్రామ సభలు నిర్వహణపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామసభలపై ముందస్తుగా పలు గ్రామాలలో వ్యవసాయ కూలీలకు, ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు, టామ్ టామ్ వేయించలేదు, పత్రికల ద్వారా సమాచారం చేరవేయడం.. ఇలాంటివేమి సంబంధిత ఉపాధి హామీ శాఖ అధికారులు చేపట్టలేదు. మండలంలో 5న గ్రామాల్లో జరిగిన వికసిత్ భారత్ – వి బి జి రామ్ పథకంపై గ్రామసభలలో కేవలం ప్రజల కంటే.. సచివాలయ ఉద్యోగులు, అధికార పార్టీ నాయకులు, పంచాయితీ సిబ్బంది తప్ప.. క్షేత్రస్థాయిలో వ్యవసాయ కూలీ పనులకు వెళ్లే వారు .. తక్కువ సంఖ్యలో హాజరయ్యారు. ఎందుకు ప్రధాన కారణం గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు సరైన సమాచారం లేకపోవడం అనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వ్యవసాయ కూలీల కోసం గతంలో 100 రోజులు పనులు కల్పిస్తుంటే .. ప్రస్తుతం 125 రోజులకు పని దినాలను పెంచింది, రోజు కూలి సొమ్ము కూడా కేంద్ర ప్రభుత్వం పెంచుతూ వికసిత్ భారత్ – ఈ బిజీ రామ్ జీ పథకంలో పొందుపరిచింది. కొత్త పథకంలో కేంద్ర ప్రభుత్వం చేర్చిన ప్రయోజనాలపై వ్యవసాయ కూలీలకు గ్రామ సభలలో పూర్తిగా అవగాహన కల్పిస్తే.. అప్పుడు ఆ పథక ప్రయోజనాలను వ్యవసాయ కూలీలు కూడా.. ఆ పథకాన్ని మరింతగా.. సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందే అవకాశం ఉంది. అలా కాకుండా గ్రామాలలో షామియానాలు, టెంట్లు వేసి తూతూ మంత్రంగా గ్రామసభలు నిర్వహించి... ఏదో అధికారుల ఆదేశం మేరకు కార్యక్రమాలు నిర్వహించామనుకుంటే.. ప్రభుత్వ లక్ష్యాలు, పథకాలు ప్రజలకు ఏ విధంగా చేరుతాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## పార్టీ నిబంధనలు పాటిస్తే..

# అధిష్టానం గుర్తిస్తుంది

**తల్లి లాంటి పార్టీ ద్రోహులను ప్రజలే తిరస్కరిస్తారు..**

**పార్టీ కోసం శ్రమ పడే మాజీ ఎంపీ పైన కుట్రలు మానుకోవాలి...**

**అసత్యప్రసాలు మానుకొని పార్టీ కోసం పని చేయాలి... రామాంజనేయులు**

కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించిన ప్రతి కార్యక్రమాన్ని మాజీ ఎంపీ తలారి రంగయ్య కార్యకర్తలకు అందుబాటులో ఉండి, అధిష్టాన నిర్ణయాలను పాటిస్తున్న మాజీ ఎంపీపై అసత్య ప్రచారాలు మాని, పార్టీ కోసం పనిచేయాలని వైసీపీ నాయకులు రామాంజనేయులు హితావు పలికారు. పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు మాట్లాడుతూ.... తల్లి లాంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకు ద్రోహం చేస్తూ, పటిష్టంగా ఉన్న వైఎస్సార్ క్యాడర్ను దెబ్బతీస్తున్న కొంతమంది దుష్ట ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని, పార్టీ కోసం శ్రమ పడే మాజీ ఎంపీపై కుట్రలు మానుకొని పార్టీ కోసం, కార్యకర్తల కోసం, అధిష్టాన నిర్ణయాలను తూచా తప్పక పనిచేయాలని వైసిపి నాయకులు హెచ్చరించారు. అధిష్టానం కోటి సంతకాల కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుంటే, కళ్యాణదుర్గం పట్టణంలోని ఇన్చార్జిలని చెప్పుకుంటూ, త్వరలో పగ్గాలు మా చేతికి అధిష్టానం ఇస్తానని చెప్పుకుంటూ, అధిష్టాన నిర్ణయించిన కార్యక్రమాలను సైతం పట్టించుకోకుండా తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 కౌన్సిలర్లతో చైర్మన్ పదవికి సిద్ధంగా ఉన్న, ఏ నాయకులయితే తప్పుడు ప్రచారాలు చేస్తూ, ప్రచారాల ముసుగులో కార్యకర్తలను మబ్బుపెట్టే వ్యక్తులు పటిష్టంగా ఉన్న వైసిపి కౌన్సిలర్లను, కర్ణాటక ప్రాంతం బెంగళూరు ఉండే ఒక వ్యక్తి, కౌన్సిలర్లకు తప్పుడు మాటలు చెప్పి, వైసిపి క్యాడర్ను దెబ్బతీసే వ్యక్తులకా? అధిష్టానం ఇన్చార్జి పదవులు ఇచ్చేది అంటూ ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా అధిష్టాన నిర్ణయాలను పాటించి పార్టీ పటిష్టతకు, కార్యకర్తల అండకు పనిచేయాలని వారు కోరారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య శాసనసభ్యులుగా పోటీ చేసి ఓడినప్పటి నుండి ఇప్పటివరకు ప్రతినిత్యం ప్రజల కోసం, కార్యకర్తల కోసం అధిష్టాన నిర్ణయాలను అమలుపరుస్తూ నిత్యం వైసీపీ క్యాడర్ను కాపాడుకోవడానికి పనిచేస్తున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య పై అవాక్కులు చవాకులు పేలిస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బండమీది రామాంజనేయులు యాదవ్, అనంతపురం జిల్లా యూత్ ఉపాధ్యక్షులు గోచర్ల ప్రతాప్, బ్రహ్మసముద్రం ఎస్సీ సెల్ అధ్యక్షులు ముప్పలకుంట జానీ, షేక్షవలి తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లిలో రాజముద్ర పాస్ పుస్తకాల పంపిణీలో పాల్గొన్న పార్టీ మండల అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా రాజు ముద్ర పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో డి. హీరేహాళ్ మండలంనందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు నాయకత్వంలో డి. హీరేహాళ్ మడేనల్లి గ్రామపంచాయతీ లింగంపల్లిలో మంగళవారం 287రాజముద్ర పట్టాదారు పాసు పుస్తకాలుపంపిణీ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో గతంలో జగన్మోహన్ రెడ్డి ఫోటోను తొలగిస్తూ రాజముద్రతో బుక్కులను తయారుచేసి రైతులు సమక్షంలో పట్టాదారు పాసు పుస్తకాలను అందజేయడం జరిగింది.. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాటిల్ మోహన్ రెడ్డి, ఆర్ ఐ సాయి కృష్ణవంశీ, మాజీ సర్పంచ్ హనుమంతు మాజీ ఎంపీటీసీ శివలింగ తెలుగుదేశం నాయకులు దొడగట్ట



రామాంజనేయులు, కుమారస్వామి, గౌసిద్ద, మల్లికార్జున, శివ రుద్ర సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## రాజ ముద్రతో కూడిన పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ...

లేపాక్ష మేజర్ న్యూస్: మండల పరిధిలోగల మైదుగోళం గ్రామంలో రాజముద్ర తో కూడిన పట్టా పుస్తకాలను మంగళవారం నాడు పంపిణీ చేశారు ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెనుగొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్, హిందూపురం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి మాట్లాడుతూ గతంలో మాదిరిగా పార్టీలకతీతంగా పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వం రాజముద్ర తో కూడిన పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేస్తోందని తెలిపారు, రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో ఈ విధంగా పాస్ పుస్తకాలు అందిస్తున్నామన్నారు , మైదుగోలం గ్రామానికి సంబంధించి 268 పాస్ పుస్తకాలు వచ్చాయని అందులో 170 మందికి పంపిణీ చేశామని తహసిల్దార్ సౌజన్య లక్ష్మ తెలిపారు మిగిలిన వారికి కూడా పాస్ పుస్తకాలు అందిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, సర్పంచ్ రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు ఈడిగ చంద్రశేఖర్ , మారుతి ప్రసాద్, నాయకులు ఆదినారాయణ, అనిల్ కుమార్ అనిల్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ , ఆర్ఐ ప్రమీల, వీఆర్వోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ఎస్ఎస్బిఎన్ కళాశాల సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికంగా ఉన్నవారు అపస్మారిక స్థితిలో పడి ఉన్న విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారాన్ని అందించారు. దీంతో నగరానికి చెందిన టూ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న మార్చురీ గదిలో భద్రపరిచారు. వారి కుటుంబ సభ్యులు తగిన ఆధారాలతో వస్తే వారికి మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందని వారు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దేవర లో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ, మున్సిపల్ చైర్మన్



తాడిపత్రి, మేజర్ న్యూస్: పెద్దపప్పూరు మండలంలోని నామనాకపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన దేవర కార్యక్రమానికి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి బ్రతక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దపప్పూరు టిడిపి నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి



తాడిపత్రి, మేజర్ న్యూస్: వైయస్సార్సీపి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతి పట్టణంలో వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వ కలిశారు. అలాగే పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని కలిశారు. అనంతరం పలు రాజకీయ అంశాల పై చర్చించారు.

## అమెరికా అహంకార, నియంతృత్వ విధానాలతో ప్రపంచశాంతి ముప్పు

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వెనిజులా దేశ అధ్యక్షులు, అతని భార్యను అమెరికా అక్రమ నిర్బంధాన్ని ఖండిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో టవర్ క్లాక్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి మాట్లాడుతూ డోనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికన్ సామ్రాజ్యవాదం రోజురోజుకీ మరింత వెర్రితనంతో వ్యవహరిస్తోందని అహంకారంతో చిన్న చిన్న దేశాలపై ఆర్థిక, సైనిక, వైమానిక దాడులకు పాల్పడుతూ ప్రపంచ శాంతికి ముప్పుగా మారిందన్నారు.వివిధ అంతర్జాతీయ సమస్యలను సాకుగా చూపుతూ వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మధురో, ఆయన భార్య సిలియో ఫ్లోర్స్ ను అరెస్టు చేసి నిర్బంధించడం ఒక స్వతంత్ర దేశాధ్యక్షుడిపై చేసిన ఘోర దాడిగా అభివర్ణించారు. ఇది అంతర్జాతీయ చట్టాలకు, ప్రజాస్వామ్య విలువలకు పూర్తి విరుద్ధమని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా చిన్నా-పెద్దా అన్ని దేశాలు ట్రంప్ యొక్క ఈ ఘాతుక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నప్పటికీ, మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికీ స్పందించకపోవడం అత్యంత దుర్మార్గమైన వైఖరని విమర్శించారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ ట్రంప్ విధానాలను ఖండించి, అమెరికా సామ్రాజ్యవాద దౌర్జన్యానికి వ్యతిరేకంగా స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు.అమెరికా ఇతర దేశాలపై చేస్తున్న ఆర్థిక, సైనిక, వైమానిక దాడులకు వ్యతిరేకంగా ప్రపంచ దేశాలన్నీ సమీకృతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి భారతీయుడు కూడా అమెరికన్ సామ్రాజ్యవాదం యొక్క వెర్రితనాన్ని వ్యతిరేకిస్తూ తన నిరసనను వ్యక్తం చేయాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు.వెనిజులాపై అమెరికా చేపట్టిన ఈ చర్యలను సిపిఐ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు.మూడో ప్రపంచ దేశమైన వెనిజులాపై అమెరికా సామ్రాజ్యవాదం సాగిస్తున్న కుట్రలను ఖండిస్తున్నామని మండిపడ్డారు.వెనిజులా ప్రజలచే ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన దేశాధ్యక్షుడిపై, ఆయన కుటుంబంపై ఈ విధమైన బెదిరింపులు, అరెస్టులు చేయడం అంతర్జాతీయ చట్టాలకు, మానవ హక్కులకు, ఐక్యరాజ్యసమితి నియమ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేశారు. ఇది దేశాల సార్వభౌమత్వంపై నేరుగా చేసిన దాడిగా మా పార్టీ భావిస్తోందన్నారు.వెనిజులా ప్రజల తీర్పుతో ఏర్పడిన ప్రభుత్వాన్ని కూల్చివేయాలనే లక్ష్యంతో అమెరికా సామ్రాజ్యవాదం రాజకీయ, న్యాయ, సైనిక మార్గాల్లో సాగిస్తున్న దాడులే ఇవని విమర్శించారు. చమురు వంటి సహజ వనరులపై ఆధిపత్యం సాధించాలనే దురాశతో ఒక దేశ నాయకత్వాన్ని నేరస్తులుగా ముద్రవేసి అరెస్టు చేయాలనుకోవడం ఆధునిక వలసవాద దురహంకారానికి ప్రతిరూపమని తెలిపారు.ఇవి అధ్యక్షుడు మధురోపై జరిగిన వ్యక్తిగత దాడులు మాత్రమే కాదనీ, మొత్తం వెనిజులా ప్రజలపై, వారి స్వాతంత్ర్యం మరియు హక్కులపై జరిగిన దాడులుగా ఆయన పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు వెనిజులా ప్రజల పోరాట సంకల్పాన్ని ఏమాత్రం బలహీనపరచలేవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున నగర కార్యదర్శి శ్రీరాములు జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య రమణ రాజేష్ రమేష్ చిరంజీవి నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు నాయకులు ఎల్లుట్ల నారాయణస్వామి రామాంజనేయులు బంగారు భాష నాగప్ప రాజు రాము వర్షంలో ఈశ్వరయ్య నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ టి యు పదవ తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన డీఈవో



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :పదవ తరగతిలో మెరుగైన మార్కులు సాధించడానికి ఎస్ టి యు రాష్ట్ర అకడమిక్ కమిటీ రూపొందించిన పదవ తరగతి విద్యార్థుల కోసం పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను శ్రీకృష్ణదేవరాయ నగరపాలక ఉన్నత పాఠశాలలో సురేష్ విశ్రాంత డిఇ ఇరిగేషన్, జయమ్మ దాతల సహకారంతో ఈరోజు 113 మంది విద్యార్థినీ, విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు చేతుల మీదుగా విడుదల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించడానికి నిష్ణాతుల చేత తయారు చేయబడిన ఈ స్టడీ మెటీరియల్ ని బాగా ఉపయోగించుకుని మంచి ఫలితాలతో, రాష్ట్రంలోనే 10వ తరగతి ఉత్తీర్ణతలో మొదటి స్థానంలో నిలవాలని కోరారు. ఈ సందర్భంగా స్టడీ మెటీరియల్ దాతలు అయిన సురేష్ విశ్రాంత డి ఈ కి, ఉపాధ్యాయిని జయమ్మ డీఈవో ప్రసాద్ బాబు ని ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీలత, ఎస్ టి యు అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఎస్ టి యు రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ బి.ఫణి భూషణ్, ఎస్ టి యు సీనియర్ నాయకులు జనార్ధన్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు సాకే పెద్దన్న మాట్లాడుతూ.. ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, గత సంవత్సరం ఈ స్టడీ మెటీరియల్ లో దాదాపుగా ఎక్కువ ప్రశ్నలు రావడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ఈ సంవత్సరం మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో కూడా ఎక్కువ శాతం ప్రశ్నలు ఈ యొక్క స్టడీ మెటీరియల్ నుండీ వస్తాయని విద్యార్థులు వీటిని చక్కగా సాధన చేసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు నగర అధ్యక్షులు నరసింహులు, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున ఎస్టియు నాయకులు యుగంధర్, ప్రభాకర్ రమేష్,ఉపాధ్యాయులు కరుణ, నళిని, గ్రేసమ్మ, సునంద, లావణ్య, ప్రతిమ, సరిత,హైమావతి, పద్మావతి, రజని, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## చిన్న వయసు నుండే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి-ఎం.వి. ఐ-2- రాజగోపాల్

### - పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలు

తాడిపత్రి,మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని దీక్షత ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో మంగళవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బోధన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ మాట్లాడుతూ, విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల పాటింపు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వాడకం ప్రాముఖ్యతపై వివరించారు. చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్యాస్ ప్రమాద ఘటనలో వ్యక్తి మృతి

తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని గన్నె వారి పల్లి కాలనీలో ఇటీవలి గ్యాస్ లీక్ అయి ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఏకాంబరం(55) బెంగళూరు లో చికిత్స పొందుతూ మంగళవారం మరణించినట్లు రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

## విందుకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



తాడిపత్రి, మేజర్ న్యూస్: ధర్మవరం మండలం రేగాటిపల్లి గ్రామంలో సర్పంచ్ రేగడిపల్లి సురేష్ రెడ్డి ఏర్పాటు చేసిన విందుకు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంగళవారం హాజరయ్యారు. ఆయనతోపాటు ధర్మవరం వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర సచివాలయంలో హెూం మంత్రి అనితను కలిసిన సునీతా కృష్ణన్



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ : మహిళల రక్షణ కోసం ప్రజ్వల ఫౌండేషన్ ద్వారా అలుపెరగని పోరాటం చేస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత సునీతా కృష్ణన్ రాష్ట్ర సచివాలయంలో హెూం మంత్రి వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మహిళల భద్రతకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా మహిళల రక్షణను మరింత బలోపేతం చేయడానికి పోలీస్ స్టేషన్లలో సెక్సువల్ అఫెండర్స్ రిజిస్ట్రీలను ఏర్పాటు చేయడం, లైంగిక దాడుల బాధితుల కోసం వన్ స్టాప్ క్రైసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడం వంటి అంశాలపై ప్రధానంగా చర్చ జరిగింది. రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సునీతా కృష్ణన్ ఈ సందర్భంగా ప్రశంసించారు. మహిళల రక్షణలో ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత అభినందనీయమని తెలిపారు. సునీతా కృష్ణన్ సూచనలు, ఆలోచనలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలో మహిళల రక్షణకు మరిన్ని చర్యలు చేపడతామని హెూం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. అలాగే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

## జన విజ్ఞాన వేదిక డైరీను ఆవిష్కరించిన జెసి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : 2026 సంవత్సరానికి సంబంధించిన జన విజ్ఞాన వేదిక డైరీని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ మంగళవారం తన చాంబర్లో జెవివి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు_.పి.చిత్తప్ప_.వీరరాజు తో కలసి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ జిల్లాలో శాస్త్రీయ దృక్పథం ను పెంపొందించే లక్ష్యంతో జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని ఆయనకు తెలిపినట్లు వారు తెలిపారు.ప్రతి సంవత్సరం జెవివి ఆధ్వర్యంలో డైరీ ని ముద్రించి రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయనకు తెలియజేశారు.నూతన సంవత్సరం డైరీ లో సైన్స్ కు సంబంధించిన అంశాలతో పాటు శాస్త్రవేత్తల జయంతి,వర్ధంతిని ముద్రించడం చాలా బాగుందని,అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా ఉందని జేసీ అభినందించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సై భాస్కర్,మాజీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.వెంకట్రామిరెడ్డి_.లక్ష్మనారాయణ నగర,అధ్యక్ష, కార్యదర్శులు_.ప్రసాద్ రెడ్డి ఎస్.తిరుపాల్ తో పాటు జిల్లా నాయకులు ఎస్.లక్ష్మనారాయణ, ఎ.ప్రసాద్,మాన్తేష్ పాల్గొన్నారు.

## వి బిజీ రాం జి పథకాన్ని వ్యతిరేకించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం స్థానంలో నూతనంగా తీసుకొచ్చిన వి బి జి రామ్ పథకంతో.. ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి ప్రయోజనం లేదని.. ఆ పథకాన్ని వ్యతిరేకించేలా కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి కేశవరెడ్డి, గిరిజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైఎల్ రామాంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. వి బి జి రామ్ పథకంతో.. కూలీలకు ఇలాంటి ప్రయోజనం లేదని.. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే... పథకంపై ఎలాంటి చర్చ లేకుండా పార్లమెంట్లో ఆమోదించుకుందని విమర్శించారు. కూలీలకు అన్యాయం జరిగే నూతన పథకాన్ని వ్యతిరేకించాలని వారు ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెరుగు సంగప్ప, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందుడిని ప్రతి ఒక్క విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలి

### - ఏబీవీపీ(అఖిల భారతీయ విద్యార్థి పరిషత్)



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం సెమినార్ నిర్వహించడం జరిగింది.జనవరి 12 స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని వివేకానంద చిత్రపటానికి పూలమాల సమర్పించడం జరిగింది.కార్యక్రమంలో తాడిపత్రి ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ నగర అధ్యక్షులు నాగవీరారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్వామి వివేకానంద చెప్పినట్లు ప్రతి విద్యార్థి జీవితంలో మైదానానికి వెళ్లి ఆటలాడుకోవడం అలవర్చుకోవాలని తెలిపారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అఖిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ఘనతను విదేశాలకు చాటి చెప్పినటువంటి మహనీయుడు స్వామి వివేకానంద అని ఇనుప కండరాలు ఉక్కు నరాలు వజ్ర సంకల్పం మనసు కలిగినటువంటి 100 మంది యువకులను నాకు ఇస్తే దేశానికి స్వాతంత్రం ఇస్తానన్న టువంటి వివేకానందను మనం ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. పరస్త్రీని తల్లిగా పూజించే సమాజం విశ్వంలో ఏదైనా ఉంది అంటే అది కేవలం భారతదేశమని అన్నారు. ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అని తెలియజేశారు. కావున ఎంతో మహెూన్నతమైన వ్యక్తిని ఏబీవీపీ (అఖిల భారతీయవిద్యార్థి పరిషత్) ఆదర్శంగా తీసుకొని వివేకానందుని మాట – ఏబీవీపీ బాటగా ఏబీవీపీ నిరంతరం స్వామి వివేకానంద ఆశయాలను సాధించడంకోసం దేశ అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. అంతేకాక విద్యార్థులలో జాతీయ భావాలను పెంపొందించి విద్యార్థులను దేశభక్తులుగా తీర్చిదిద్దడంలో ఏబీవీపీ నిమగ్నమై ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివరామకృష్ణ,అధ్యాపకులు వీరస్వామి,సృజన, క్రిష్ణప్రియ, ఇతర అధ్యాపకులు, ఏబీవీపీ నాయకులు కుళ్ళాయప్ప, మనోజ్, భాస్కర్, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.





## కన్నులపండుగగా సవరమ్మ జాతర

### ప్రజలందరికి సవారమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలి. ఎమ్మెల్యే సురేందర్ బాబు

కుందుర్పి(మేజర్ న్యూస్) ప్రజలందరికీ అన్నివేళలా గ్రామదేవత సవరమా ఆశీస్సులు పుష్కలంగా ఉండాలని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేందర్ బాబు పేర్కొన్నారు. మండలపరిధిలోని బెస్తరపల్లి గ్రామంలో 103 సంవత్సరాల తర్వాత అంగరంగ వైభవంగా నియోజకవర్గంలోనే అత్యంత వైభవంగా సవారమ్మ జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా రు.అందులో బేస్తరపల్లి గ్రామప్రజల ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేందర్ బాబు మంగళవారం జాతర కార్యక్రమంలోపాల్గొన్న ఆయన కు ప్రజలు ఘనస్వాగతం పలికారు.మాజీసర్పంచ్ రాఘవేంద్రబాబు, స్థానిక నాయకులతో కలిసి గ్రామదేవత ఆలయంలో జరిగిన ప్రత్యేకపూజలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ సవారమ్మతల్లి ఆశీస్సులు ఉండాలని,ఆ దేవతఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగాపండి ప్రజలందరూ సుఖ సంతోషాల తో ఉండాలని సవారమ్మను కోరుకున్నారు. అనంతరం మాజీసర్పంచ్ రాఘవేంద్రబాబు,బీకేహెచ్ రాజగోపాల్, వెంకటరమణల ఇళ్లకువెళ్లి కుటుంబసభ్యులను పలకరించి వారివిందును స్వీకరించారు.అనంతరం ఎమ్మెల్యే పలుమీడియా సంస్థల నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

# సోషల్ మీడియానే నేటి ఉద్యమ వేదిక



### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దేశ రాజకీయాల్లో, సామాజిక ఉద్యమాల్లో సోషల్ మీడియా కీలక శక్తిగా మారిన ఈ సమయంలో వామపక్షలు ఆ వేదికను పూర్తిగా వినియోగించుకోలేకపోవడం ఆత్మపరిశీలనకు దారితీస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాథ్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం వ్డి..ఆదినారాయణరెడ్డి మెమోరియల్ హాల్లో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.సంతోష్ కుమార్ అధ్యక్షతన ఉమ్మడి అనంతపురం సిపిఐ జిల్లా సోషల్ మీడియా శిక్షణా తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 16 నుంచి 20 ఏళ్ల వయస్సు గల యువతలో 95 శాతం మంది స్మార్ట్ ఫోన్లకు బానిసలయ్యే స్థాయికి చేరుకున్నారని, రోజుకు సగటున 5 గంటలకు పైగా ఫోన్లలోనే గడుపుతున్నారని తెలిపారు. నిద్రలో కూడా ఫోన్ నోటిఫికేషన్లకు ఉలిక్కిపడే పరిస్థితి ఉందంటే, సోషల్ మీడియా ప్రభావం ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతోందన్నారు. స్మార్ట్ ఫోన్లకు లాభాలూ ఉన్నాయని, అదే సమయంలో ఆరోగ్యపరమైన నష్టాలు కూడా ఉన్నాయని చెప్పారు. అందుకే అవసరాన్ని బట్టి, ఉద్యమ అవసరాలకు అనుగుణంగా సోషల్ మీడియాను వినియోగించుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వామపక్షలపై ఉందని హరినాథ్ రెడ్డి ఉద్ఘాటించారు. వాట్సాప్, ట్విట్టర్ , ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి వేదికలు నేడు ఉద్యమాలకు ఆయుధాలుగా మారాయని, ప్రపంచవ్యాప్తంగా అనేక రాజకీయ పార్టీలు సెల్ఫోన్ ద్వారానే ఉద్యమాలు నిర్వహిస్తున్నాయని గుర్తుచేశారు. అందుకే ప్రతి రాజకీయ పార్టీ ప్రత్యేకంగా సోషల్ మీడియా విభాగాలు ఏర్పాటు చేసుకుంటోందన్నారు. ప్రధాన మీడియా ఉ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ ఛానల్స్ ఉ కార్పొరేట్ శక్తులు, బీజేపీఉఆర్ఎస్ఎస్ చేతుల్లోకి వెళ్లిపోయిన పరిస్థితుల్లో, వామపక్ష ఉద్యమాలకు సోషల్ మీడియానే నిజమైన వేదికగా మారిందని స్పష్టం చేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను సోషల్ మీడియా ద్వారా కప్పిపుచ్చుకుని ఎన్డీఏ అధికారంలోకి వచ్చిందని, అయితే ఇప్పుడు అదే సోషల్ మీడియా నుంచి వస్తున్న ప్రశ్నలకు బీజేపీ తట్టుకోలేకపోతోందన్నారు. విమర్శించే వారిపై కేసులు, దాడులు, కట్టడులు పెరుగుతున్నాయని, సనాతన ధర్మాన్ని ప్రశ్నించిన వారిపై ఆర్ఎస్ఎస్ శక్తులు అణచివేతకు దిగుతున్నాయని ఆరోపించారు.వీధిలో జరిగే ఉద్యమం ఉ ఫోన్లో కనిపించాలి,ఫోన్లో జరిగే చర్చ ఉ ప్రజల మనసుల్లోకి వెళ్లాలి”అదే నేటి వామపక్ష పోరాట మార్గమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి,సహాయ కార్యదర్శి జె.రాజారెడ్డి ఏఐ వైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మొజ్జాడ యుగంధర్. పర్చూరు రాజేంద్ర బాబు,సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.శ్రీరాములు, ఎ.పద్మావతమ్మ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం రాజేష్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి హనుమంతు రాయుడు, కుళ్ళయస్వామి జిల్లా అధ్యక్షులు కావలి సత్య జిల్లా కార్యదర్శి సకాల రాజ తదితరులు పాల్గొన్నారు.

## కడప డిప్టీ పీటీఓల సమస్యల పట్ల నిర్లక్ష్యానికి నిరసనగా గేట్ మీటింగ్

**హిందూపురం మేజర్ న్యూస్ :** డిప్టీ పీటీఓల సమస్యలపై చూపుతున్న నిర్లక్ష్య మొండి వైఖరికి నిరసనగా గత 50 రోజులుగా కడప రీజియన్‌లో జరుగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షకు మద్దతుగా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్ఎంయుఏ) కడప జోనల్ కమిటీ పిలుపున హిందూపురం డిపో గ్యారేజ్ గేటు ముందు గేట్ మీటింగ్ నిర్వహించింది. డిపో సెక్రటరీ సి. వెంకటేశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్ఎంయుఏ నాయకులు కడప డిప్టీ పీటీఓల మొండి వైఖరిపై తీవ్రంగా స్పందించారు.జోనల్ కమిటీ, రాష్ట్ర కమిటీ పిలుపున ఎలాంటి చర్యలు తీసుకున్నా హిందూపురం డిపో ఎన్ఎంయుఏ సభ్యులు ముందుంజలో నిలబడి పోరాటానికి సిద్ధంగా ఉంటామని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రీజనల్ వైస్ ప్రెసిడెంట్ టి. వలి సాబ్, డిపో చైర్మన్ కిరణ్ కుమార్, డిపో అధ్యక్షులు




రంగనాథప్ప, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ పి. బాబా ఫక్రుద్దీన్, డిపో చీఫ్ వైస్ ప్రెసిడెంట్ టి.ఎస్. నాథ్, గ్యారేజ్ కార్యదర్శి రాంప్రసాద్, గ్యారేజ్ అధ్యక్షులు ఎం. రవీంద్ర, గ్యారేజ్ ట్రెజరర్ ఎం.సి. నాయక్, డిపో వైస్ ప్రెసిడెంట్ ఎస్.పి.ఎం. భాష, సీనియర్ నాయకులు తిప్పారెడ్డి, షబ్బీర్, అశ్వత్తప్ప, యువ నాయకుడు ఎం. వికాస్ తదితరులు పాల్గొన్నారు.అధిక సంఖ్యలో ఎన్ఎంయుఏ సభ్యులు హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రెండోసారి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా హరి మోహన్ ఎంపిక



**కదిరి, మేజర్ న్యూస్:** యూనియన్ నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యర్గం లోకి రెండోసారి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా హరి మోహన్ ఎంపికయ్యారు. ఈ మేరకు విజయవాడ లో నేషనల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి.వి.రమణారెడ్డిల అధ్వర్యంలో ఏపిఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారక తిరుమలరావు తో ప్రధాన కార్యాలయంలో సోమవారం పరిచయ కార్యక్రమం జరిగింది. కదిరి డిపో నందు క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ డేలిగేట్ గా 5 సార్లు గెలవడం, యూనియన్ లో చురుకైన నాయకుడిగా గుర్తింపు, ఉద్యోగుల సమస్యలు, పదవీ విరమణ చెందిన ఉద్యోగుల సమస్యల పరిష్కార మునకు పెద్దఎత్తున చొరవ తీసుకోవడం ఉద్యోగులకు వాట్సప్ మేసేజ్ ల ద్వారా చైతన్య పరచడం, రిటైర్డు ఉద్యోగుల ఫించన్లు,వైద్యం,కారుణ్య నియామకాలలో చేస్తున్న తదితర సేవలను గుర్తించారు. రాష్ట్ర నాయకత్వం తనకు రెండోసారి పదవి ఇచ్చినందుకు తనకు ఎంతో ఆనందముగా ఉన్నదని హరి మోహన్ తెలిపారు.

## ఓబీసీ జిల్లా కార్యదర్శి మురళీ మోహన్ ఎంపిక



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ మండలం బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు ఏ. మురళీమోహన్ సత్య సాయి జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. జిల్లా బిజెపి అధ్యక్షులు మోహన్ శేఖర్ నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంపిక చేసిన రాష్ట్ర జిల్లా మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి పార్టీ అభివృద్ధి కోసం నాయకులతో కలిసి కృషి చేయనున్నట్లు తెలిపారు ఓబిసి నాయకుడిగా ఎంపిక చేసిన మురళీమోహన్ కు మిత్రులు, శ్రేయోభిలాషులు, పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.



## పేదల పక్షపాతి సిపిఐ కార్యదర్శి చెన్నరాయుడు

### జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో సిపిఐ కార్యదర్శి చెన్నారాయుడుకు ఘన సత్కారం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పేదల పక్షపాతి, నిరంతర పోరాట యోధుడు సిపిఐ మండల కార్యదర్శి చెన్నా రాయుడు అని జై భీమ్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు తమ్మన్న, అధ్యక్షులు లేపాక్ష, కార్యదర్శి రాజేష్ కొనియాడారు. మంగళవారం పట్టణంలోని మూడో వార్డు అంబేద్కర్ విగ్రహం వద్ద జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో సిపిఐ కార్యదర్శి చెన్నారాయుడును ఘనంగా సత్కరించారు. ఆయనను శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యువజన సంఘం గౌరవ అధ్యక్షులు తమన్న, అధ్యక్షులు లేపాక్ష మాట్లాడుతూ చెన్న రాయుడు గత అనేక సంవత్సరాలుగా సిపిఐ పార్టీలో చురుకైన పాత్ర పోషించినట్లు గుర్తు చేశారు. కార్మికులు, రైతులు, దళిత హక్కుల కోసం, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి పలు పెరుగని పోరాటాలు చేసినట్లు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలో నిస్వార్థ సేవలు అందించి తన జీవితాన్ని పేదలకే అంకితం చేశారని పేర్కొన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్ని సమస్యలు ఎదురైనా వాటన్నింటినీ ఎదుర్కొని పేదల పక్షన పనిచేశారని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షంచారు. కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం సహాయ కార్యదర్శి తేజ, ఉపాధ్యక్షులు సోమశేఖర్, కార్యవర్గ సభ్యులు, అజిత్, బాలు చామండి, గిరి, మనీ, మల్లికార్జున, దీపు, కార్తీక్, సతీష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సోనియా సీన, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, ముష్టూర్ ఎర్రి స్వామి, సిపిఐ సీనియర్ నాయకులు పురిడి తిప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రైతులకు సంక్షేమం - గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే రైతులకు సంక్షమమని గుత్తి, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఆయన తన గుమ్మ నూరు ఈశ్వర్ మంగళవారం స్థానిక మార్కెట్ యార్డు నందు కందుల కొను గోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గుమ్మనూరు ఈశ్వరుకు మార్కెట్ యార్డ్ చైర్మన్ సూర్య ప్రతాప్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చైన్ శీన, నాయకులు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. అనంతరం టెంకాయ కొట్టి కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల సంక్షమం కొరకు ఎన్నో సంక్షమ పథకాలను అందజేస్తున్నారన్నారు. అందులో భాగంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సంకల్పంతో ప్రభుత్వం నిర్ణయించిన గరిష్టదర ఒక క్వింటాం రూ. 8వేలకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఇప్పటివరకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేదని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. వీటితోపాటు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జింకల నారాయణస్వామి, తిమ్మప్ప, మండల కన్వీనర్ లక్ష్మ రంగయ్య, సింగల్ విండో సొసైటీ అధ్యక్షులు శివశంకర్, మండల ప్రధాన కార్యదర్శి పల్లా సాంబశివ యాదవ్, రామచంద్ర యాదవ్, లాయర్ సోమశేఖర్, నరేంద్ర యాదవ్, అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రెడ్డి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని కసుమవారిపల్లిలో డెమోక్రటిక్ టీచర్ ఫెడరేషన్ 2026 డైరీ, వాల్ క్యాలెండర్ క్యాలెండర్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టుబడి గౌస్,లాజమ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.కొండకమర్ల ఉన్నత పాఠశాల ఆవరణలో కాంప్లెక్స్ ఛైర్మన్_.హరికృష్ణ నాయక్ చేతుల మీదుగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ నాయకులు గౌస్ లాజమ్, సోమశేఖర్ నాయక్, నాగరాజు, అతావుల్లా తదితరులు పాల్గొన్నారు.

## పురం, అభివృద్ధే బాలయ్య ధ్యేయం...



### మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్..

**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో మున్సిపాలిటీ రూపురేఖలు మార్చిదిద్దే దశగా వార్డుల్లో పనులు మొదలు ఈ సందర్భంగా 92.5 కోట్లతో 9 వ వార్డు లోని శ్రీకంఠపురం పూలమితి రోడ్ 65 మీటర్ల సిమెంట్ రోడ్ పనులు ప్రారంభించిన మునిసిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, వార్డు కౌన్సిలర్ దుర్గ మంజుల నవీన్ ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బాలయ్య అంటే అభివృద్ధి , అభివృద్ధి అంటే బాలయ్య అనే దశగా పురం మున్సిపాలిటీ పరిధిలో పనులు మొదలయ్యాయి అని పేర్కొన్నారు. కార్యక్రమం లో సీనియర్ నాయకులు ప్రసాద్, కౌన్సిలర్ సతీష్ కుమార్ ప్రధానకార్యదర్శి దుర్గ నవీన్ బూత్ ఇంచార్జి శివ గోవిందా దుర్గ నాని , లాయర్ మల్లికార్జున, సాయి, అంజలి నరేష్, శంకర్, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



## ఎస్టియు ఆధ్వర్యంలో పదవ తరగతి స్టడీ మెటీరియల్ వితరణ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్టియు యూనియన్ ఆధ్వర్యంలో బుల్లెట్ – క్యూ పేరుతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ 30మంది విద్యార్థులకు జిల్లా ఆర్థిక కార్యదర్శి గౌరవ మల్లికార్జున, ప్రధానోపాధ్యాయులు బాలాజీ వారి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలాజీ మాట్లాడుతూ ఎస్ టి యు యూనియన్ వారు ఉపాధ్యాయుల సంక్షమం కోసమే కాకుండా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి సేవలందించడం అభినందనీయం అన్నారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ సంఘ సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న తోటి ఉపాధ్యాయులకు ఎస్టియు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల నాయకులు రామస్వామి, ముత్యాలప్ప, రాము, ఉపాధ్యాయులు మారుతి, విశ్వనాథ్, నాగరాజు సునీత, రవిశంకర్, పద్మిని, వరలక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల శారదాను పరామర్శించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** కంబదూర్ మండల వైసీపీ కన్వీనర్ హనుమంత రాయుడు భార్య గొల్ల శారద అనంతపురంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఆరోగ్యం బాగాలేక చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య మంగళవారం ఆసుపత్రికి చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ తలారి రంగతో పాటు కంబదూరు ఎంపీపీ భీమేష్, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పాత్రికేయుల నూతన కమిటీ ఎంపిక

నార్పల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని స్థానిక తిక్క స్వామి ఆశ్రమంలో మంగళవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. జర్నలిస్టుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షుడు సీనియర్ పాత్రికేయుడు వి. వెంకటరాముడు, కమిటీ సలహాదారుడు పప్పూరు శంకర ఆంజనేయులు, కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి, సహాయ కార్యదర్శి దిలిప్, కోశాధికారి మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, నూతన పాత్రికేయుల కమిటీ సభ్యులు_. ప్రభుదాస్, డి.జమీర్, షేక్ దాదావాలి, టి.చంద్ర, సి రామకృష్ణ, వి.వెంకటేష్, వై గణేష్ లు ఎంపికయ్యారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రకటించింది.

## రైతులకు ఈ-పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండలంలోని వెలదడకల పంచాయతీలో మంగళవారం రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు రైతుల భూముల రీ సర్వే, గ్రామ సభలో రైతులకు ఈ – పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రెడ్డిశేఖర్, వీఆర్వో లోకేష్, తెలుగుదేశం నాయకులు సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ సోమశేఖర్ రెడ్డి , వీరికొండప్ప, నాయ కులు రామాంజనేయులు, రామచంద్ర డీలర్ తిప్పన్న తెలుగుదేశం పంచాయతీ అధ్యక్షులు రామ చంద్ర, బూత్ ఇంచార్జ్ రాజశేఖర్, శ్రీరాములు, విజయకుమార్, జనసేన నాయకుడు భాషా తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ




ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : స్థానిక ఎంఆర్సి కార్యాలయం ఆవరణంలో మంగళవారం ఎంఈఓలు సురేష్, రమణ, చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంఘాల ద్వారా తోటి ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా ఉండాలన్నారు.కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు బడా భార్గవరెడ్డి, ఉపా ధ్యక్షుడు నారాయణ స్వామి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓబిసి మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రమణ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ఓబిసి మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా మండల పరిధిలోని మరికొమ్మదిన్నె గ్రామానికి చెందిన రమణ ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఓ బి సి మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాఎంకే దిన్నె గ్రామానికి చెందిన కే రమణ ను ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. బిజెపి సత్యసాయి జిల్లా అధ్యక్షులు జయం శేఖర్ స్వామి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి సహకారంతో తాను ఎన్నిక కావడం జరిగిందని ,ఈ పదవి బాధ్యతలను అప్పగించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కే. రామ్మోహన్, మండల అధ్యక్షులు షేక్ బాబ్జాన్, సీనియర్ నాయకులు గురివిరెడ్డి, ఎస్. చాను తదితరులు పాల్గొన్నారు.

## 8వ వేతన సంఘంలో పెన్షనర్లకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు..

### అఖిల భారత రైల్వే పెన్షనర్ల సంక్షమ సమాఖ్య...

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: కేంద్ర 8వ వేతన సంఘంలో రైల్వే పెన్షనర్లకు న్యాయం జరిగే వరకు పోరాటం ప్రవాహంలా కొనసాగుతునే ఉంటుందని అఖిల భారత రైల్వే పెన్షనర్ల సంక్షమ సమాఖ్య ప్రకటించింది

మంగళవారం స్థానిక అఖిల భారత రైల్వే పెన్షనర్ల సంక్షమ సమాఖ్య డివిజనల్ కార్యాలయంలో డివిజనల్ కార్యదర్శి షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా పాల్గొన్న జోనల్ ప్రెసిడెంట్ కళాధర్, వర్కింగ్ ఎంప్లాయీస్ డివిజనల్ కార్యదర్శి యస్. విజయకుమార్, స్టేట్ బ్యాంకు చీఫ్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు, ఈసంధర్భంగా, వక్తలు మాట్లాడుతూ,తమ ఫెడరేషన్ పే కమిషన్ ప్రయోజనాలకోసం కేంద్ర ప్రభుత్వతో రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. వేతన సంఘంలో పెన్షనర్స్ కు సంబందించిన పెరుగుదల ఉండదని ఉద్దేశ్యపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని అటువంటి నిరాధరమైన, ఊహాజనితమైన పుకార్లను నమ్మవద్దన్నారు.సర్వీయింగ్/ రెగ్యులర్ ఎంప్లాయీస్ తో పాటు పెన్షనర్స్ కు కూడా న్యాయం చేసేందుకు న్యాయ పోరాటం చేసైన పెన్షన్ ను పెరుగుదల సాధించి తీరుతామని మస్తాన్ వలి హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అలాగే జూన్, డిసెంబర్ నెలల మధ్య పదవి విరమణ చేసిన



కార్మికులకు 2006 జనవరి 01 నుండి రావలసిన నోషనల్ ఇంక్రిమెంట్లను ఇప్పించడం జరిగిందన్నారు. నోషనల్ఇంక్రిమెంట్లు రానివారు ఇంకా మిగిలి ఉంటే తమ దృష్టికి తీసుకోవచ్చిన పక్షంలో వారి సమస్యను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.రైల్వే ఆసుపత్రిలో ఫిజీషియన్ ఒక్కరే ఉన్నారని, అదనంగా మరోక ఫిజీషియన్ వైద్యుడిని నియమించాలని పలువురు పెన్షనర్లు డిమాండ్ చేశారు, అలాగే యాద్గీర్ సెక్షన్ లో పని చేసే వారికి, రిటైర్డ్ ఎంప్లాయీస్ కోసం ఒక రెఫరల్ హాస్పిటల్ ను కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో 2026వ సంవత్సరపు క్యాలెండరును అవిష్కరించారు. సమావేశంలో స్వచ్చంద సమాజ సేవకులు అబ్దుల్ ఘనీ,కరీం బాషా, సాయిశేఖర్, కనకరాజు ,నాగరాజు, వలి,యల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను పూర్తిగా దూరం చేయవచ్చుని, గమ్యం క్షమంగా ఉంటుందని గుంతకల్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్.వి రాజాబాబు పేర్కొన్నారు. మంగళవారం గుంతకల్లు పట్టణంలోనే ఆర్టీవో కార్యాలయానికి డ్రైవింగ్ లైసెన్సు, లర్నర్ లైసెన్స్ కోసం, ఇతర పనుల నిమిత్తం వచ్చిన వారు, డ్రైవింగ్ స్కూలు, ప్రైవేట్ స్కూల్ బస్సుల డ్రైవర్లు, యజమానులతో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు జరక్కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ముఖ్యంగా ప్రవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లు విద్యార్థులను స్కూలుకి తీసుకువచ్చే సమయంలో తీసుకువెళ్లే సమయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు బస్సు ఎక్కే సమయంలో దిగే సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.



ఎక్కడపడితే అక్కడ రోడ్డుకి అడ్డంగా ఆపడం, ట్రాఫిక్ కు అంతరాయం కలిగే విధంగా కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బస్సులో ప్రయాణించే సమయంలో స్కూల్ పిల్లలు కిటికీల నుండి చేతులు గాని తలలు గాని బయటకు పెట్టకుండా జాగ్రత్తగా గమనించాలని చెప్పారు. వాహనాలు డ్రైవింగ్ చేసేవారు ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అలా చేస్తే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు మరణాలు తగ్గించండి

### జిల్లావ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కే.సురేష్ బాబు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాడే సమావేశం జిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి సురేష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగానే ఆరోగ్య, ఆశా కార్యకర్తలను ఉద్దేశించి జిల్లావ్యాధి నిరోధిక టీకాల అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ మాతా శిశు మరణాలకు కారణమైన చిన్న వయసు బాలికలకు వివాహాలు చేయటం వలన పౌష్టికాహార లోపం,వివాహం జరిగిన వెంటనే చిన్న వయసులోనే గర్భం రావడం వలన మాత శిశు మరణాలు ఉంటాయని అందుకు వారి అవగాహన రాహిత్యం వలన అలా జరగకుండా చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయకుండా గ్రామాలలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యాధికారి పరీక్షలకు హాజరు కాకుండా కుటుంబసభ్యుల సహకారం లేకపోవుట తదితర సమస్యల దృష్ట్యా మాతృ మరణాలు, శిశు మరణాలు ఎక్కువగా జరుగుతున్నందున వాటి నివారణకు




అవసరమైన అన్ని చర్యలు చేపట్టవల సినదిగా అందరికి సూచించారు. పుట్టిన బిడ్డ మొదలుకొని మొదట జన్మదినోత్సవం జరుపుకునే బిడ్డ వరకు అందరికీ అవసరమైన అన్ని వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వవలసినదిగా సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పి హెచ్ సి డాక్టర్ దీప్తి. పద్మని, సిహెచ్వోలు వన్నప్ప, రామాంజనేయులు హెల్త్ ఎడ్యుకేటర్ రామచంద్ర, సూపర్వైజర్లు పార్వతి, ఎస్ఎం భాష ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా రవాణా సంస్థ (ఆర్టీసీ) ఉద్యోగుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

### ఎన్ఎంయుఏ ఆధ్వర్యంలో ధర్నా

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రజా రవాణా సంస్థ ఉద్యోగుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఎన్ఎంయుఏ ఉరవకొండ డిపో కార్యదర్శి ఎం నారాయణస్వామి డిమాండ్ చేశారు. కడప జోనల్ కమిటీ పిలుపుమేరకు మంగళవారం ఆర్టీసీ డిపో ముందు ఎన్ఎంయుఏ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. డిపో కార్యదర్శి ఎం.ల నారాయణస్వామి మాట్లాడుతూ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. వారి మొండి వైఖరిని నిరసిస్తూ రెండు రోజులపాటు నిరసన వ్యక్తం చేసినా యాజమాన్యంలో చలనం రాలేదని వాపోయారు. ఎన్ఎంయుఏ ఆధ్వర్యంలో డిమాండ్ల పరిష్కారం కోసం జనవరి 6, 7వ తేదీలలో రెండు రోజుల పాటు ధర్నా కార్యక్రమాన్ని తలపెట్టినట్లు చెప్పారు. కడప జోన్ నందు ఉన్న అన్ని డిపోలలో ఉద్యోగ భద్రత సర్కులర్ 1/19ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కండక్టర్లు, మెకానిక్స్ పదోన్నతులకు అడ్డంకి గా ఉన్న న్యాయప్రక్రియను తొలగించాలని కోరారు. సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని, జోన్ నందు ఉన్న అన్ని కేటగిరీలో ఖాళీలను పదోన్నతి ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జోన్ పరిధిలో నెలకొన్న అన్ని రకాల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని నినదించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయుఏ డిపో, గ్యారేజ్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.